# కమల్ అమృత్ వాణి-263

వివేకదీప్తిమాశ్రిత్య కార్యాకార్యం
విచారయేత్।
హితాహితం వినిశ్చిత్య పశ్చాత్ కార్యం
సమాచరేత్॥



తాత్పర్యం. ప్రతి పని చేసే ముందు ఆలోచించడం వివేకానికి లక్షణం.ఏది చేయాలి? ఏది చేయకూడదు? అని విచారించాలి.తక్షణ భావోద్వేగాలకు లోనై తీసుకున్న నిర్ణయాలు తరువాత అనుకోని సమస్యలను తెచ్చిపెట్టవచ్చు.మన చర్య వల్ల కలిగే మంచిచెడులను ముందుగానే పరిశీలించాలి.ఆలోచనకు ఆచరణ తోడైతేనే నిర్ణయం పరిపక్వమవుతుంది.ఒక్క క్షణం ఆలోచించడం వల్ల ఎన్నో రోజుల పశ్చాత్తాపాన్ని నివారించవచ్చు.

✍ కమలేకర్ నాగేశ్వర్ రావు 'కమల్'

## వర్షాకాలం వచ్చిందంటే రోడ్లంతా నిత్యం జలమయం

పులివెందుల కదిలించే వార్త సెప్టెంబర్ 21



పులివెందుల పట్టణం చవ్వా సుభాకర్ రెడ్డి కాలనీ లోని నాగార్జున చెక్క డిపో వైపు వెళ్లే రోడ్డు వర్షాకాలం వచ్చిందంటే నిత్యం జలమయమై పాదచారులకు చాలా ఇబ్బందికరంగా మారింది. గత కొన్ని ఏళ్ళ క్రితం నిర్మించిన ఈ సిమెంట్ రోడ్డు నిర్మించే సమయంలో అవగాహ నారాహిత్యంతో రెండు వైపులా హైట్ పెట్టి, మధ్యలో డౌన్ చేయడం వల్ల వర్షం పడినప్పుడల్లా ఈ రోడ్డు మధ్యలో నీళ్లు నిలబడి రాకపోకలకు అంతరాయం కలుగుతోంది. ప్రధానంగా నారాయణ కళాశాల, ఇతర కార్పొరేట్ స్కూళ్లకు కాలనీవాసులు ఈ రోడ్డు గుండా ఎక్కువగా రాకపోకలు చేస్తుండడంతో, ముఖ్యంగా బడి పిల్లలు ఈ వర్షపు నీటిలో కిందపడి గాయాల పాలవుతున్నారు. రోజుల తరబడి వర్షపు నీరు నిల్వ ఉండడం వల్ల దోమలు వ్యాపించి వివిధ రోగాలకు కారణభూతమవుతున్నవి అందులోనూ ఈచుట్టుపక్కల ఇళ్లవారు, ఇతరులు చెత్తాచెదారాన్ని ఈప్రాంతంలో వదిలి వెళ్ళడం వల్ల, వర్షాకాలంలో దుర్గంధ భూపూరితమై, విషసర్పాలు సంచరిస్తున్నాయి. కనుక వెంటనే మున్సిపల్ అధికారులు స్పందించి, ఈప్రాంతంలో చెత్తాచెదారం వేయకుండా అరికట్టాలని, రోడ్డు సమస్యను పరిష్కరించాలని కాలనీవాసులు విన్నవిస్తున్నారు. ఏది ఏమైనప్పటికీ, రెండు వైపులా రోడ్డు ఎత్తుగా వేసి, రోడ్డు మధ్యలో డౌన్ చేయడం చూస్తుంటే , ఇది మన మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారుల కళానైపుణ్యానికి, ఈరోడ్డు నిర్మించిన గుత్తేదారుల ప్రతభాపాటవాలకు అద్దం పడుతోందని జనాలు చర్చించుకుంటున్నారు.

## టిడిపి వైసిపి దొందు దొందే

-పార్టీలు వ్యక్తిగత విమర్శలు మాని ప్రజా సమస్యల పట్ల దృష్టి పెట్టాలి
-కాంగ్రెస్ పార్టీ పీసీసీ డెలిగేట్ వేలూరు శ్రీనివాస్ రెడ్డి

పులివెందుల కదిలించే వార్త సెప్టెంబర్ 21



వైసిపి కూటమి ప్రభుత్వం దొందు దొందే అని కాంగ్రెస్ పార్టీ పీసీసీ డెలిగేట్ వేలూరు శ్రీనివాస్ రెడ్డి అన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా సమస్యల పట్ల ప్రభుత్వ మీద పోరాటం చేయవలసిన ప్రతిపక్ష పార్టీ వైసిపి ప్రజా సమస్యలను గాలికి వదిలేసి వ్యక్తిగత విమర్శలముకే పరిమితమైందన్నారు అలాగే అధికారంలోకి రెండు సంవత్సరాల అవుతున్న కూటమి ప్రభుత్వం కూడా ప్రజా సమస్యల పట్ల కాకుండా విమర్శలకే పరిమితం అయిందన్నారు పులివెందులలో డ్రైనేజీ సమస్య రోడ్ల మరమ్మతులు గాని పట్టించుకోవడంలేదని పులివెందుల అభివృద్ధిని గాలికి వదిలేసారన్నారు నిరుద్యోగ యువతకు పరిశ్రమలు తీసుకొచ్చి ఉపాధి కల్పించిన ఆలోచన ఇరు పార్టీలకు లేదన్నారు. ఇప్పటికైనా ఇరు పార్టీలు వ్యక్తిగత విమర్శలు మాని ప్రజా సమస్యల పట్ల దృష్టి పెట్టాలని వేలూరు శ్రీనివాస్ రెడ్డి అన్నారు.

## మిట్టమల్లేశ్వరునికి విశేష పూజలు

పులివెందుల అర్బన్ కదిలించే వార్త సెప్టెంబర్ 21



పులివెందుల పట్టణలోని గుంత బజార్ సమీపంలో ఉన్న ఎంతో పురా తనమైన ప్రసిద్ధిగాంచిన శ్రీ మిట్ట మల్లేశ్వర స్వామి ఆలయంలో సోమవారాన్ని పురస్క రించుకొని శ్రీ మిట్టమ ల్లేశ్వరుని విశేష పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా తెల్లవారుజామున నుం డి స్వామి వారికి ప్రధాన అర్చకులు రుద్ర, శివ స్వాముల ఆధ్వ ర్యంలో స్వామివారికి పంచా మృత అ భిషేకం, భస్మాభిషేకం, సహస్ర నామ అష్టోత్తర శతనామావళి, భీష్మాభిషేకం, లిం గా ష్టకం తదితర పూజా కైకర్యాల అనంతరం మిట్ట మల్లేశ్వరుడు ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శ నమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వహకులు మాట్లాడుతూ శివాలయం లో ప్రతిరోజు విశేష పూజలు ధూప, దీప, నైవేద్యాలు, ఘనం గా నిర్వహించడం జరు గుతోందని అన్నారు. సోమవారాన్ని పురస్కరిం చుకొని ఆలయానికి పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొని పరమశివునికి ఎంతో నమ్మకంతో భక్తి శ్రద్ధలతో మొక్కలు చెల్లించి విశేష పూజలు నిర్వ హించడం జరిగిందన్నారు. అనంతరం అనంతరం ఆలయ నిర్వా హకులు ఏర్పాటుచేసిన తీర్థ ప్రసాదాలను భక్తులకు అంద జేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వహకులు, భక్తులు, ఎండోమెంట్ అధికారులు తదితరులు పాల్గొన్నరు.

## షాపింగ్ కాంప్లెక్స్ గదులకు బహిరంగ వేలం

-ఈ నెల 30న వేలం.. మూడేళ్ల లీజు కాలపరిమితి



వేంపల్లె సెప్టెంబరు 21 (కదిలించే వార్త):

వేంపల్లె పట్టణంలోని శ్రీ వృషభాచలేశ్వరస్వామి దేవస్థానానికి చెందిన షాపింగ్ కాంప్లెక్స్ గదుల లీజు హక్కుల కోసం ఈ నెల 30న బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు ఆలయాలకమండలి చైర్మన్ పి.వి. రమణ, ఈఓ కె. సుభాష్ తెలిపారు. బుధవారం ఉదయం 10 గంటలకు వేంపల్లిలోని శ్రీ వేంకటేశ్వరస్వామి దేవస్థాన ప్రాంగణంలో దేవాదాయశాఖ అధికారుల సమక్షంలో వేలం జరుగుతుందని పేర్కొన్నారు.గ్రూప్--1లో 08, 33 గదులకు 2026 అక్టోబరు 1 నుంచి 2029 సెప్టెంబరు 30 వరకు, గ్రూప్--2లో 18వ గదికి అక్టోబరు 5 నుంచి 2029 అక్టోబరు 4 వరకు, గ్రూప్--3లో 03, 15, 16, 17, 29 గదులకు నవంబరు 1 నుంచి 2029 అక్టోబరు 31 వరకు మూడేళ్ల లీజు కాలపరిమితి ఉంటుందని తెలిపారు. ప్రతి గ్రూపునకు రూ.లక్ష చొప్పున డిపాజిట్ చెల్లించాల్సి ఉంటుందన్నారు.హిందూ మతస్తులు మాత్రమే వేలంలో పాల్గొనేందుకు అర్హులని, దేవస్థానానికి బకాయిలు ఉన్నవారు, కోర్టు వివాదాల్లో ఉన్నవారు, మైనర్లు అనర్హులని స్పష్టం చేశారు. వేలం అనంతరం హెచ్చు పాటదారుని మినహా మిగిలిన వారి డిపాజిట్లను తిరిగి చెల్లిస్తామని తెలిపారు. ఆసక్తి ఉన్న వ్యాపారులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. మరిన్ని వివరాలకు 9441501685 నంబరును సంప్రదించవచ్చున్నారు.

# ప్రకృతి వ్యవసాయ జీవ వనరుల ఉత్పత్తి కేంద్రం ఏర్పాట్లు అవగాహన సదస్సులి

పులివెందుల కదిలించే వార్త సెప్టెంబర్ 21



పులివెందుల మండల సమైక్య నందు వెలుగు అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ గురురాజ్, ప్రకృతి వ్యవసాయ మాస్టర్ ట్రైలర్ భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో లింగాల మండలం పులివెందుల మండలం సంబంధించిన 43 విఓ లకు సంబంధించిన కార్యకర్తలకు అవగాహనలో భాగంగా లో ప్రకృతి వ్యవసాయం చేయు రైతులకు వారు పాటించే వద్ధతిలో భాగంగా కషాయాలు ద్రావణాలు కావలసిన ఘన ద్రవ ఇన్పుట్స్ పంటల మోడల్స్ పైన వారికి శిక్షణ తరగతులను నిర్వహించి ప్రతి గ్రామంలోనూ ప్రకృతి వ్యవసాయ ఇన్పుట్స్ అందుబాటులో ఉండేలా ఉంచడానికి మధ్యవర్తిగా ఆ దుకాణం నడపడానికి వీరికి అవగాహన కలిగించడం జరిగింది . ఎల్ నీనో తట్టుకోనే దానికోసం విత్తన గులకల చేసి ఎత్తుకునే విధానాన్ని డెమోసేసి వారికి చూపించడం జరిగింది ఈ కార్యక్రమములో వెలుగు అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ గురురాజు ప్రకృతి వ్యవసాయ సిబ్బంది భాస్కర్ రెడ్డి,యామినీ లత,జయ నాయక్, సుభాన్ బి శిక్షకులు హాజరు కావడం జరిగింది

# 'మెగా డీఎస్సీ కాదు.. దగా డీఎస్సీ' నిరసన కార్యక్రమం

-ప్రభుత్వం నిరుద్యోగ యువతను తీవ్ర అన్యాయం
-నూర్ బాషా మాజీ కార్పొరేషన్ చైర్మన్ ఓ.రసూల్ సాహెబ్

విజయవాడ- పులివెందుల కదిలించే వార్త సెప్టెంబర్ 21



రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన డీఎస్సీ నోటిఫికేషన్‌పై నిరుద్యోగులు,విద్యార్థి సంఘాలు చేపట్టిన 'మెగా డీఎస్సీ కాదు.. దగా డీఎస్సీ' నిరసన కార్యక్రమంలో రాష్ట్ర నూర్ బాషా మాజీ కార్పొరేషన్ చైర్మన్ ఓ.రసూల్ సాహెబ్ పాల్గొన్నారు. విజయవాడలో నిర్వహించిన ఈ ఆందోళనలో నూర్ బాషా,ముస్లిం సోదరులతో కలిసి ఆయన నిరసన గళం విప్పారు.?ఈ సందర్భంగా ఓ.రసూల్ సాహెబ్ మాట్లాడుతూ ప్రభుత్వం నిరుద్యోగ యువతను తీవ్ర నిరాశకు గురిచేసిందని మండిపడ్డారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలకు,ఇప్పుడు విడుదల చేసిన పోస్టుల సంఖ్యకు పొంతన లేదని ఇది ముమ్మాటికీ నిరుద్యోగులను మోసం చేయడమేనని విమర్శించారు. లక్షలాది మంది అభ్యర్థులు ఏళ్ల తరబడి డీఎస్సీ కోసం ఎదురుచూస్తుంటే అరకొర పోస్టులతో సరిపెట్టడం దారుణమన్నారు.?వెనుకబడిన వర్గాలు,మైనార్టీ,నూర్ బాషా వర్గాలకు చెందిన పేద విద్యార్థులు ఉద్యోగాల కోసం కోచింగ్‌లు తీసుకుంటూ తీవ్ర ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వం తక్షణమే స్పందించి వాస్తవ ఖాళీల ఆధారంగా పూర్తిస్థాయి మెగా డీఎస్సీ నోటిఫికేషన్‌ను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగులకు న్యాయం జరిగే వరకు తమ పోరాటం ఆగదని ఆయన స్పష్టం చేశారు.?ఈ నిరసన కార్యక్రమంలో పలువురు నూర్ బాషా సంఘం నాయకులు,ముస్లిం మైనార్టీ ప్రతినిధులు,విద్యార్థి సంఘాల నాయకులు,పెద్ద సంఖ్యలో నిరుద్యోగ యువకులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి వైఎస్ మనోహర్ రెడ్డి చొరవ

పులివెందుల కదిలించే వార్త సెప్టెంబర్ 21





పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని నగరిగుట్ట తదితర ప్రాంతాల్లో నెలకొన్న త్రాగునీటి సమస్యలపై స్థానిక ప్రజలు చేసిన విజ్ఞప్తికి స్పందించి వైఎస్ మనోహర్ రెడ్డి సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టారు. స్థానిక మహిళలు తమ ప్రాంతంలో నీటి సమస్యతో పాటు డ్రైనేజీ ఇబ్బందులు, చెత్త సేకరణ వాహనాలు క్రమం తప్పకుండా రావడం లేదని ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ప్రజల సమస్యలను విన్న వైఎస్ మనోహర్ రెడ్డి వెంటనే మునిసిపల్ అధికారులతో మాట్లాడి, సంబంధిత సమస్యలను పరిష్కరించాలని సూచించారు. ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల విషయంలో అధికారులు స్పందించి సమస్యలను త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు హాల్ గంగాధర్ రెడ్డి, మాజీ మునిసిపల్ చైర్మన్ హాఫీజ్, పట్టణ ఉపాధ్యక్షుడు పార్నపల్లి కిషోర్, మునిసిపల్ నాయకులు కొంగనపల్లి రవికుమార్, భాషా, చల్లా రమేష్ తదితరులు పాల్గొన్నారు

# ధర్మవరం ఎస్ ఐ యు చర్చిలో అక్టోబర్ 12, 13, 14 తేదీల్లో ప్రత్యేక సమావేశాలు

కదిలించే వార్త ధర్మవరం సెప్టెంబర్ 21



ధర్మవరం పట్టణంలోని మార్కెట్‌లో గల ఎస్ ఐ యు చర్చిలో అక్టోబర్ 12, 13, 14 తేదీల్లో చిన్నపిల్లల రిట్రీట్, మహిళల సమావేశం, యువజనుల కూడిక నిర్వహించనున్నట్లు స్థానిక దైవసేవకులు తెలిపారు. ఈ కార్యక్రమాల నిర్వహణపై ధర్మవరం యునైటెడ్ పాస్టర్స్ కమిటీ ఉపాధ్యక్షులు జయపాల్ అధ్యక్షతన స్థానిక దైవసేవకులు సమావేశమై చర్చించారు. ఈ సందర్భంగా ఎస్ ఐ యు చర్చి పాస్టర్ జాన్ మాట్లాడుతూ, ఈ సమావేశాల్లో హైదరాబాద్‌కు చెందిన సిస్టర్ థెరిసా పాల్, బ్రదర్ సురేష్‌తో పాటు స్థానిక దైవసేవకులు పాల్గొని దైవవాక్యాన్ని అందించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో సీనియర్ పాస్టర్ సుందర్ సింగ్, దేవమణి, జాయింట్ సెక్రటరీ సోలోమోన్, ట్రెజరర్ గ్రేసయ్య, ఇమ్మానుయేల్, స్టీవెన్, రఘునాథ్ డానియేల్, ఆనంద్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు రక్తదానంపై అవగాహన

-బ్లడ్ గ్రూప్ నిర్ధారణ శిబిరం నిర్వహణ

వేంపల్లె సెప్టెంబరు 21 (కదిలించే వార్త):





వైఎస్సార్ వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ, కడప ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ యూనిట్-1, యూనిట్-2, ఆర్ఆర్సీ సహకారంతో విద్యార్థులకు రక్తదానంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు బ్లడ్ గ్రూప్ నిర్ధారణ శిబిరం ఏర్పాటు చేసి, అనంతరం బ్లడ్ గ్రూప్ ఐడెంటిటీ కార్డులను అందజేశారు.కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా. కె. ఉషశ్రీ మాట్లాడుతూ అత్యవసర సమయాల్లో రక్తం అందుబాటులో ఉండటం ఎంతో ముఖ్యమన్నారు. రక్తదానం ద్వారా ఆపదలో ఉన్న వారి ప్రాణాలను కాపాడే అవకాశం ఉంటుందని, విద్యార్థులు రక్తదానంపై అవగాహన పెంచుకోవాలని సూచించారు.ఢిల్లీ పబ్లిక్ స్కూల్ డైరెక్టర్ వివేకానంద విద్యార్థులకు రక్తదానం, వివిధ బ్లడ్ గ్రూపులపై అవగాహన కల్పించారు. వేంపల్లి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ టి. నరసింహులు విద్యార్థులకు సైబర్ నేరాలపై అప్రమత్తత, రక్తదానం, స్త్రీ శక్తి యాప్ వినియోగంపై అవగాహన కల్పించారు.కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ యూనిట్-1, 2 ప్రోగ్రాం అధికారులు కుమార్‌రాజా, జనార్ధన్, వైస్ ప్రిన్సిపాల్ షాజియా బేగం, సీనియర్ అధ్యాపకులు నాగేంద్ర, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# దివ్యాంగ చిన్నారులకు సహాయ పరికరాలు, విద్యా సామగ్రి పంపిణీ

-17 మంది విద్యార్థులకు రూ.10 వేల విలువైన కిట్లు.. రోలేటర్,
హియరింగ్ ఎయిడ్ అందజేత

వేంపల్లె సెప్టెంబరు 21 (కదిలించే వార్త):





భవితా దివ్యాంగ విద్యా వనరుల కేంద్రంలో విద్యనభ్యసిస్తున్న దివ్యాంగ చిన్నారులకు సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో (ఆర్టిఫిషియల్ లింబ్స్ మాన్యుఫ్యాక్చరింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా), కాన్పూర్ అందించిన సహాయ పరికరాలు, టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ కిట్లను సోమవారం పంపిణీ చేశారు. జిల్లా ఐ ఈ కోఆర్డినేటర్ వెంకటసుబ్బయ్య, ఎంఈఓ -1 వెంకట్రామిరెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ విద్యార్థుల వయస్సు, అవసరాలకు అనుగుణంగా టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ కిట్లను అందించినట్లు తెలిపారు. ఇవి విద్యాభ్యాసం, నైపుణ్యాల అభివృద్ధికి ఉపయోగపడతాయన్నారు. ఎంఈఓ -1 వెంకట్రామిరెడ్డి మాట్లాడుతూ దివ్యాంగ చిన్నారుల విద్యాభివృద్ధికి ఇలాంటి సహాయ కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు.మొత్తం 17 మంది విద్యార్థులకు ఒక్కొక్కరికి సుమారు రూ.10 వేల విలువైన విద్యా సామగ్రి కిట్లను అందించారు. అదనంగా అవసరాన్ని బట్టి ఒక విద్యార్థికి నడకకు సహాయపడే రోలేటర్, మరో విద్యార్థికి హియరింగ్ ఎయిడ్‌ను పంపిణీ చేశారు.2025 నవంబరు 22న పులివెందులలో నిర్వహించిన మెడికల్ అసెస్మెంట్ క్యాంపులో విద్యార్థులను వైద్యులు పరీక్షించి, వారి అవసరాల మేరకు పరికరాల కోసం రెఫర్ చేశారని ఐఈఆర్టీ యశోద తెలిపారు. వైద్యుల సూచనల మేరకు అందుబాటులోకి వచ్చిన పరికరాలు, కిట్లను ప్రస్తుతం పంపిణీ చేసినట్లు వివరించారు. ఎంఈఓ-2 స్టాలిన్ ఐజాక్ మాట్లాడుతూ విద్యార్థుల అవసరాలకు అనుగుణంగా ఈ సామగ్రిని వినియోగించుకోవడం ద్వారా వారి విద్యా, నైపుణ్య, సమగ్ర అభివృద్ధికి తోడ్పడుతుందని తెలిపారు. కార్యక్రమంలో ఉర్దూ పాఠశాల హెచ్ఎం ప్రసాద్, ఐఈఆర్టీలు యశోద, సుజాత, సీజీవి సుజాత, తల్లిదండ్రులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# కదిలించే వార్త కథనానికి స్పందన

**-చింతలమడుగుపల్లి రోడ్డులో చెత్త తొలగింపు**

**వేంపల్లె సెప్టెంబరు 21 (కదిలించే వార్త):**

చింతలమడుగుపల్లి రోడ్డులో పేరుకుపోయిన చెత్తాచెదారం, దుర్గంధంతో ప్రజలు, విద్యార్థులు పడుతున్న ఇబ్బందులపై 'కదిలించే వార్త'లో ప్రచురితమైన కథనానికి పంచాయతీ అధికారులు స్పందించారు. 'చింతలమడుగుపల్లి రోడ్డా.. డంపింగ్ యార్డా?' అనే శీర్షికతో సెప్టెంబరు 20న ప్రచురితమైన కథనంపై అధికారులు వెంటనే చర్యలు చేపట్టారు. పంచాయతీ సిబ్బంది మరుసటి రోజే రోడ్డుపక్కన పేరుకుపోయిన చెత్తను పూర్తిగా తొలగించారు. అనంతరం పరిసరాల్లో బ్లీచింగ్ పౌడర్ చల్లి పారిశుధ్య చర్యలు చేపట్టారు. చెత్త తొలగించడంతో స్థానికులు, విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. ప్రజా సమస్యను వెలుగులోకి తీసుకొచ్చి పరిష్కారానికి చొరవ చూపిన 'కదిలించే వార్త'కు వారు కృతజ్ఞతలు తెలిపారు. రోడ్డుపక్కన మళ్లీ చెత్త



వేయకుండా అధికారులు పర్యవేక్షణ చేపట్టి, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని స్థానికులు కోరారు.



# గురజాడ అభ్యుదయ కవితా పితామహుడు.. నవయుగ వైతాళికుడు

**-గొప్ప సంఘసంస్కర్తగా గురజాడ సేవలు చిరస్మరణీయం**

**-164వ జయంతి వేడుకల్లో డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి**

**వేంపల్లె సెప్టెంబరు 21 (కదిలించే వార్త):**

అభ్యుదయ కవితా పితామహుడు, నవయుగ వైతాళికుడు, గొప్ప సంఘసంస్కర్త గురజాడ అప్పారావు అని రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి కొనియాడారు. సోమవారం వేంపల్లిలో కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో గురజాడ అప్పారావు 164వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తులసిరెడ్డి మాట్లాడుతూ "దేశమంటే మట్టికాదోయ్.. దేశమంటే మనుషులోయ్" అనే అమర సందేశాన్ని సమాజానికి అందించిన గొప్ప దేశభక్తుడు గురజాడ అని అన్నారు. బాల్య వివాహాలు, కన్యాశుల్కం వంటి సాంఘిక దురాచారాల నిర్మూలనకు తన సాహిత్యం, వాడుక భాషను ఆయుధాలుగా మలిచారని తెలిపారు. గురజాడ గొప్ప మానవతావాది అని, స్త్రీ జనోద్ధరణ, సంఘ సంస్కరణ, భాషోద్యమం మూడు రంగాల్లోనూ మార్గదర్శకుడిగా నిలిచారని తులసిరెడ్డి పేర్కొన్నారు. సమాజంలోని రుగ్మతలపై గురజాడ సంధించిన సాహితీ బ్రహ్మాస్త్రమే 'కన్యాశుల్కం' నాటకమని అన్నారు. గిరీశం, బుచ్చమ్మ, మధురవాణి వంటి పాత్రలు తెలుగు నాటక రంగంలో చిరస్థాయిగా నిలిచాయని తెలిపారు. 'పుత్తడి బొమ్మ పూర్ణమ్మ', 'ముత్యాల సరాలు', 'సుభద్ర', 'నీలగిరి కోటలు' వంటి రచనలు గురజాడ సాహితీ ప్రతిభకు నిదర్శనాలని తులసిరెడ్డి అన్నారు. గురజాడ చూపిన అభ్యుదయ మార్గం, ఆయన అడుగుజాడలు సమాజ ప్రగతికి మైలురాళ్లని పేర్కొన్నారు. కార్యక్రమంలో తులసిరెడ్డి సతీమణి అలివేలమ్మ, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు డాక్టర్ సుబ్రహ్మణ్యం, వేముల మండల అధ్యక్షుడు చాగలేటి వెంకటేశు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఉత్తన్న, తోపిరెడ్డి రవీంద్రనాథ్‌రెడ్డి, బద్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.



# సూర్యప్రభ వాహనంపై శ్రీ మలయప్పస్వామి దివ్య వైభవం







**-గోవింద నామస్మరణతో మార్మోగిన తిరుమాడ వీధులు**

**తిరుమల కదిలించే వార్త 21 సెప్టెంబర్**

తిరుమల శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో ఏడో రోజైన సోమవారం ఉదయం 8 గంటలకు శ్రీ మలయప్పస్వామివారు సూర్యప్రభ వాహనంపై భక్తులకు దివ్యదర్శనం అనుగ్రహించారు. సూర్య కాంతుల మధ్య స్వామివారు సూర్యప్రభ వాహనంపై తిరుమాడ వీధుల్లో విహరిస్తుండగా, భక్తులు భక్తిపారవశ్యంతో "గోవిందా.. గోవిందా" అంటూ నామస్మరణ చేశారు. వాహనం ముందు భక్తబృందాలు చెక్కభజనలు, కోలాటాలతో స్వామివారిని కీర్తించగా, మంగళవాయిద్యాల నడుమ వాహనసేవ వైభవంగా సాగింది. భక్తులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పిస్తూ స్వామివారిని దర్శించుకున్నారు. ఆయురారోగ్యాలను ప్రసాదించే సూర్యప్రభ వాహనం సూర్యుడు సకల జీవులకు ఆరోగ్యాన్ని, చైతన్యాన్ని ప్రసాదించే దివ్యశక్తికి ప్రతీక. ప్రకృతికి చైతన్యప్రదాతగా, సకల రోగ నివారకుడిగా సూర్యుడిని సూర్యనారాయణుడిగా భక్తులు ఆరాధిస్తారు. సూర్యమండల మధ్యవర్తిగా శ్రీమన్నారాయణుడు కొలువై ఉన్నారనే ఆధ్యాత్మిక విశ్వాసానికి సూర్యప్రభ వాహనసేవ ప్రతీకగా నిలుస్తుంది. సూర్యప్రభ వాహనంపై శ్రీ మలయప్పస్వామివారిని దర్శించుకోవడం ద్వారా ఆయురారోగ్యాలు, సుఖసం తోషాలు, భోగభాగ్యాలు, సత్సంతాన సంపద కలుగుతాయని భక్తుల విశ్వాసం. రాత్రి చంద్రప్రభ వాహనసేవ సోమవారం రాత్రి 7 గంటలకు శ్రీ మలయప్పస్వామివారు చంద్రప్రభ వాహనంపై భక్తులకు దర్శనం అనుగ్రహించనున్నారు. సెప్టెంబరు 22న వైభవంగా రథోత్సవంశ్రీవారి బ్రహ్మోత్సవాల్లో ఎనిమిదో రోజైన మంగళవారం ఉదయం 7 గంటలకు రథోత్సవం వైభవంగా జరుగనుంది. వాహ నసేవలో శ్రీశ్రీశ్రీ పెద్దజీయర్‌స్వామి, శ్రీశ్రీశ్రీ చిన్నజీయర్‌స్వామి, టీటీడీ ఈవో ముద్దాడ రవిచంద్ర, అదనపు ఈవో సి.హెచ్. వెంకయ్య చౌదరి, సీవీఎస్వో కె.వి. మురళీకృష్ణ, పలువురు బోర్డు సభ్యులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# నగరపాలక సంస్థకు 40 వినతులు. కమిషనర్ ఎం.జయకృష్ణ.

**తిరుపతి కార్పొరేషన్ కదిలించే వార్త 21 సెప్టెంబర్**

తిరుపతిలో నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 40 వినతులు వచ్చాయని కమిషనర్ ఎం.జయకృష్ణ తెలిపారు. సోమవారం తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫోన్ ద్వారా ఆరు మంది, కార్యాలయంకు నేరుగా వచ్చి 34 మంది వినతులు సమర్పించి తమ సమస్యలు తెలిపారు. కొర్లగుంట మారుతీ నగర్ లో కలుషితమైన తెలుగు గంగ నీరు వస్తున్నాయి తగుచర్యలు చేపట్టాలని, ఖాదీ కాలనిలో రోడ్లపైన ఉన్న గుంతలు పూడ్చాలని, సప్తగిరి నగర్ నందు డ్రైనేజి కాలువలు సరిగా లేకపోవడంతో మురుగునీరు ఇండ్లలోనికి వస్తున్నాయి పరిశీలించాలని, గరుడాద్రి నగర్ నందు మురుగునీరు రోడ్లపై వస్తుండడంతో దుర్గంధం వెదజల్లుతూ, అనారోగ్యం పాలవుతున్నాము తగు చర్యలు తీసుకోవాలని, అంధుల శరణాలయం వద్ద కుక్కలు, దోమల బెడద ఎక్కువగా ఉందని, పట్నూల్ వీధి మెయిన్ రోడ్డుకు సిసి రోడ్డు వేయాలని, ఎస్.కె.డి. నగర్ లో నిర్వహిస్తున్న హాస్టల్ వారు వ్యర్థాలు కాలువలో వేయడం వలన దుర్వాసన ఎక్కువగా ఉందని, వరదరాజ నగర్ లో 60అడుగుల రోడ్డు అన్యాక్రాంతం అవుతున్నది పరిశీలించాలని, ఇంటి పన్నులో తన పేరు రామమూర్తిగా మార్చాలని కోరారు. ప్రజల నుండి వచ్చిన సమస్యలను ఆయా విభాగాల అధికారులకు పంపి చర్యలు చేపడతామని కమిషనర్ తెలిపారు. రామమూర్తి అనే 10 ఇంకుడు గుంతలు ఏర్పాటు చేశానని ఫలితాలు బాగున్నాయని తెలుపగా కమిషనర్ ఆయన్ను అభినందించారు. భూగర్భ జలాలను పెంపొందించేందుకు అందరూ ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలని కమిషనర్ ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్ శారదా దేవి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, రెవిన్యూ ఆఫీసర్ సేతు మాధవ్, సర్వేయర్ గురువా రెడ్డి, మేనేజర్ హసీమ్, మరియు సిబ్బంది పాల్గొన్నారు.



# వేంపల్లిలో పారిశుధ్య పనులు

**-చింతలమడుగు పల్లె రహదారిలో చెత్త కుప్పలు, కాలువల పూడిక తొలగింపు**

**వేంపల్లె సెప్టెంబరు 21 (కదిలించే వార్త):**

వేంపల్లె మండల పరిధిలోని చింతలమడుగు పల్లెకు వెళ్లే రహదారితో పాటు పరిసర ప్రాంతాల్లో పంచాయతీ అధికారులు ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం చేపట్టారు. రహదారికి ఇరువైపులా పేరుకుపోయిన చెత్త కుప్పలు, సైడ్ కాలువల్లోని పూడికను పంచాయతీ సిబ్బంది తొలగించారు. జేసీబీ, ట్రాక్టర్ల సహాయంతో చెత్త, వ్యర్థాలను సేకరించి ఇతర ప్రాంతాలకు తరలించారు. అనంతరం దోమలు, దుర్గంధం వ్యాపించకుండా శుభ్రం చేసిన ప్రాంతాల్లో బ్లీచింగ్ పౌడర్ చల్లారు. పరిసరాల పరిశుభ్రతపై పంచాయతీ అధికారులు ప్రత్యేక దృష్టి సారించి చర్యలు చేపట్టడంపై స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.





## వేంపల్లె అవోపా మహిళా విభాగ్ అధ్యక్షురాలిగా నాగలక్ష్మి

**వేంపల్లె సెప్టెంబరు 21 (కదిలించే వార్త):**



వేంపల్లె ఆర్యవైశ్య ఆఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (అవోపా) మహిళా విభాగ్ అధ్యక్షురాలిగా బైరిశెట్టి నాగలక్ష్మి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం సాయంత్రం శ్రీ వాసవి కళ్యాణ మండపంలో నిర్వహించిన సమావేశంలో రాష్ట్ర, జిల్లా, వేంపల్లె అవోపా నాయకులు సంయుక్తంగా ఆమెను ఎన్నుకున్నారు. అవోపా జిల్లా అధ్యక్షుడు గూడూరు హరికృష్ణ ఈ విషయాన్ని ప్రకటించారు. కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు కనకరాజు, మహిళా విభాగ్ రాష్ట్ర అధ్యక్షురాలు నాగవేణి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు చిట్టెం రమేష్, వేంపల్లె అవోపా అధ్యక్షుడు బైరిశెట్టి వెంకట సునీల్‌కుమార్‌తో పాటు కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు. నాగలక్ష్మికి నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. త్వరలో నూతన కార్యవర్గంతో కలిసి నాగలక్ష్మి ప్రమాణ స్వీకారం చేయనున్నారు. తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించినందుకు కృతజ్ఞతలు తెలిపిన ఆమె.. అవోపా మహిళా విభాగం అభివృద్ధికి కృషి చేస్తానని పేర్కొన్నారు.

## వేంపల్లెలో దసరా ఉత్సవాలకు స్తంభ మహోత్సవం

**వేంపల్లె సెప్టెంబరు 21 (కదిలించే వార్త):**



వేంపల్లెలోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవస్థానంలో దసరా శరన్నవరాత్రి మహోత్సవాలకు సోమవారం స్తంభ మహోత్సవంతో శ్రీకారం చుట్టారు. ఆలయ అర్చకులు ఇంద్రకంటి ప్రసాద్‌శర్మ నేతృత్వంలో ఉదయం 9.15 గంటలకు పందిరి పూజా కార్యక్రమం నిర్వహించారు. ముందుగా గణపతి పూజ, భూమి పూజ నిర్వహించి, అనంతరం శుభముహూర్తంలో దసరా ఉత్సవాల పందిరికి స్తంభ పూజ చేసి స్తంభస్థాపన చేశారు. అక్టోబరు 11 నుంచి 22వ తేదీ వరకు 12 రోజుల పాటు ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో దసరా శరన్నవరాత్రి ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు తోటంశెట్టి చంద్రశేఖర్, ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షుడు రాయవరం సుబ్బు తెలిపారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం, యువజన సంఘం, శ్రీ వాసవి కల్యాణ మండపం కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## చెస్ బోర్డుపై చాంపియన్.. తనుశ్రీ

**-నంద్యాలలో రాష్ట్రస్థాయిలో నంబర్--1.. నెల్లూరులో మూడో ర్యాంక్**

**వేంపల్లె సెప్టెంబరు 21 (కదిలించే వార్త):**



చెస్ పోటీల్లో వేంపల్లి చైతన్య హైస్కూల్ 10వ తరగతి విద్యార్థిని తలారి తనుశ్రీ వరుస విజయాలతో సత్తా చాటుతోంది. అండర్--16 బాలికల విభాగంలో తాజాగా జరిగిన రెండు రాష్ట్రస్థాయి చెస్ ర్యాంకింగ్ టోర్నమెంట్లలో ప్రతిభ కనబరిచింది. ఈ నెల 12న నంద్యాలలో జరిగిన 6వ ఏపీ స్టేట్ ర్యాంకింగ్ చెస్ టోర్నమెంట్‌లో రాష్ట్రస్థాయిలో ప్రథమ ర్యాంక్ సాధించిన తనుశ్రీ, 13న నెల్లూరులో జరిగిన 8వ ఏపీ స్టేట్ ర్యాంకింగ్ చెస్ టోర్నమెంట్‌లో మూడో ర్యాంక్ సాధించింది. ఇప్పటికే పలు రాష్ట్రస్థాయి టోర్నమెంట్లలో ర్యాంకులు సాధిస్తున్న తనుశ్రీ తాజా విజయాలపై పాఠశాల యాజమాన్యం హర్షం వ్యక్తం చేసింది. చిన్న వయస్సులోనే చెస్‌పై ఆసక్తి పెంచుకుని నిరంతర సాధనతో రాష్ట్రస్థాయిలో రాణించడం అభినందనీయమని పాఠశాల చైర్మన్ బి.చక్రపాణి రెడ్డి అన్నారు. డైరెక్టర్లు చేతన్‌రెడ్డి, చైతన్యరెడ్డిలు తనుశ్రీని అభినందించి, భవిష్యత్తులో రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. చెస్ వంటి మేధో క్రీడలు విద్యార్థుల్లో ఏకాగ్రత, ఆలోచనా శక్తి, నిర్ణయ సామర్థ్యాలను పెంపొందిస్తాయని చక్రపాణి రెడ్డి తెలిపారు. తనుశ్రీ విజయానికి సహకరిస్తున్న తల్లిదండ్రులు, చెస్ కోచ్‌లు, ఉపాధ్యాయులను యాజమాన్యం అభినందించింది.

## గురజాడ సేవలు చిరస్మరణీయం. ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలి డా. పనబాక లక్ష్మి



**తిరుపతి రూరల్ కదిలించే వార్త 21 సెప్టెంబర్**

వెంకటగిరిలో మహాకవి గురజాడ అప్పారావు జన్మదినం సందర్భంగా ఆయన చిత్రపటానికి తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు డా. పనబాక లక్ష్మి నివాళులర్పించి, ఆయన సేవలను స్మరించుకున్నారు. వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ మరియు తిరుపతి పార్లమెంట్ లోకల్ బాడీ ఎలక్షన్ ఇంచార్జ్, ఏపీ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ నూకసాని బాలాజీ గారితో కలిసి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డా. పనబాక లక్ష్మి మాట్లాడుతూ.. "గురజాడ గారి సాహిత్యం సమాజంలో చైతన్యానికి నాంది పలికింది. ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లడం మనందరి బాధ్యత. తెలుగు భాషా సాహిత్యానికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయం" అని అన్నారు. ఈ కార్యక్రమంలో తిరుపతి పార్లమెంట్ వైస్ ప్రెసిడెంట్ యశ్వంత్ రెడ్డి , ఆర్గనైజింగ్ సెక్రటరీ ముని రామయ్య , సెక్రటరీ రేవతి.నియోజకవర్గ నాయకులు మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## ఏలేశ్వరంలో ఘనంగా 9వ జాతీయ పోషణ మాసోత్సవాలు

**-అంగన్వాడీ కేంద్రాలపై వస్తున్న వార్తా కథనాల నేపథ్యంలో**

**-కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా అధికారి సి హెచ్ లక్ష్మి**







**ఏలేశ్వరం,సెప్టెంబర్ 21 (కదిలించే వార్త) :**

ఏలేశ్వరం పట్టణంలో 9వ జాతీయ పోషణ మాసోత్సవాలను సోమవారం ఘనంగా నిర్వహించారు. కాకినాడ జిల్లాలో అంగన్వాడీ కేంద్రాలపై వస్తున్న వార్తా కథనాల నేపథ్యంలో జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ మరియు సాధికారత అధికారిణి సి హెచ్ లక్ష్మి ఏలేశ్వరంలోని 8, 14వ అంగన్వాడీ కేంద్రాలను తనిఖీ చేశారు. కేంద్రాల్లో పిల్లలకు అందుతున్న సేవలు, పోషకాహార పంపిణీ, రికార్డుల నిర్వహణ తదితర అంశాలను పరిశీలించారు. అనంతరం 9వ వార్డు నెయ్యిలపేట రామాలయంలో నిర్వహించిన 9వ జాతీయ పోషణ మాసోత్సవ కార్యక్రమానికి సి హెచ్ లక్ష్మి హాజరయ్యారు. ఈ సందర్భంగా గర్భిణులు, బాలింతలు, చిన్నారుల తల్లులకు పోషకాహారం, ఆరోగ్యం, పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు సమతుల్యమైన పోషకాహారం అందించడం ద్వారా పోషకాహార లోపాన్ని నివారించవచ్చని వివరించారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న సేవలను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సీడీపీఓ పద్మావతి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సూర్యకుమారి, పట్టణ వార్డు మహిళా సంరక్షణ కార్యదర్శులు ఎస్ ప్రవల్లిక,ఎ సాయి తులసి,ఏఎన్ఎంలు వెంకటలక్ష్మి, యమున,ఆశా కార్యకర్తలు వరలక్ష్మి,శాంతి,అంగన్వాడీ సిబ్బంది,గర్భిణులు,బాలింతలు,చిన్నారుల తల్లులు పాల్గొన్నారు.

# హనుమద్ వాహనంపై శ్రీ రంగనాథుడు



(పులివెందుల కదిలించే వార్త సెప్టెంబర్ 21

పులివెందుల శ్రీ రంగనాథ స్వామి వారి నూలు పుజ ఉత్సవాలలో భాగంగా ఆదివారం శ్రీరంగనాథ స్వామి శ్రీదేవి భూదేవి సమేతుడై హనుమత్ వాహనంపై కొలువుతిరి భక్తులకు దర్శనమిచ్చారు .ఈ సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారికి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులకు ఆలయ నిర్వాహకులు ఏర్పాటుచేసిన తీర్ధ ప్రసాదాలు అందజేశారు ఈ కార్యక్రమంలో ఎండోమెంట్ సిబ్బంది ఆలయ నిర్వహకులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు 'హామ్' ప్రాజెక్టుల వర్చువల్ ప్రారంభోత్సవ కార్యక్రమం

**-మున్సిపల్ కార్యాలయంలో ప్రత్యక్ష ప్రసార ఏర్పాట్లు**

**-కుప్పం నుంచి ప్రారంభించనున్న సీఎం నారా చంద్రబాబు నాయుడు**



పులివెందుల అర్బన్ కదిలించే వార్త సెప్టెంబర్ 21:

పులివెందుల పట్టణాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధి లక్ష్యంగా రాష్ట్రవ్యాప్తంగా హైబ్రిడ్ యాన్యుటీ మోడల్ (హెచ్ఎఎం) విధానంలో చేపట్టనున్న వివిధ ప్రాజెక్టుల వర్చువల్ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహిస్తున్నట్లు పులివెందుల మున్సిపల్ కమిషనర్ శివ తనూజ తెలిపారు.?ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కుప్పం పర్యటన నుంచి ఈ ప్రాజెక్టులను వర్చువల్ విధానంలో లాంఛనంగా ప్రారంభించి,శ్రీకారం చుట్టనున్నారు.?నేటి ఉదయం 9:30 గంటలకు పులివెందుల మున్సిపాలిటీ నూతన కార్యాలయ భవనంలో ప్రత్యేకంగా వర్చువల్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.పట్టణ ప్రముఖులు,ప్రజలు,అధికారులు సకాలంలో హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మున్సిపల్ కమిషనర్ ఆహ్వానించారు.

## డ్వాక్రా మహిళలకు ఆర్థిక అక్షరాస్యత పై అవగాహన కార్యక్రమం



పులివెందుల కదిలించే వార్త సెప్టెంబర్ 21

పులివెందులలోని సాయిబాబా ఆలయం ఆవరణలో ఆర్థిక అక్షరాస్యత కేంద్రం కౌన్సిలర్ నాగలక్ష్మి ఆధ్వర్యంలో డ్వాక్రా మహిళలకు ఆర్థిక అక్షరాస్యతపై మరియు ఆర్థిక లావాదేవీలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పొదుపు సంఘాల మహిళలకు కేంద్ర ప్రభుత్వ ప్రమాద బీమా పథకాలపై అవగాహన కల్పిస్తూ వార్షికంగా ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన కింద సంవత్సరానికి 20 రూపాయలు చెల్లించి ఏదైనా ప్రమాదం జరిగితే రెండు లక్షల రూపాయల వరకు నామినీకి వర్తించే విధంగా ప్రమాద బీమా, ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా యోజన ద్వారా సంవత్సరానికి 436 రూపాయలు సాధారణ మరణం మరియు హార్ట్ ఎటాక్ కారణంగా మరణించిన వారికి రెండు లక్షల రూపాయల వరకు వర్తిస్తుందని అదేవిధంగా అటల్ పెన్షన్ యోజన పథకం కింద వివిధ ప్రయోజనాలు కలవని పొదుపు సంఘాల మహిళలు వీటిపై అవగాహన కలిగి బీమా పాలసీలను తీసుకోవడం ద్వారా భవిష్యత్తుకు భరోసా కల్పించుకుని ఆర్థికంగా స్థిరత్వం కలిగి ఉండవచ్చానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పొదుపు సంఘాల మహిళలు మరియు ఆర్థిక అక్షరాస్యత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వ్యక్తి పూజ కాదు.. దేశ భద్రతే ముఖ్యం

**-25వ డివిజన్ మాజీ కార్పొరేటర్ నాగ మల్లిక, భర్త బండారు శివకేశవ**



కడప సెప్టెంబర్ 21 కదిలించే వార్త

వ్యక్తి పూజ కాదు.. దేశ భద్రతే ముఖ్యమని 25వ డివిజన్ మాజీ కార్పొరేటర్ బండారు నాగమల్లిక భర్త బండారు శివకేశవ అన్నారు. సోమవారం భారతీయ జనతా పార్టీ ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి ఆధ్వర్యంలో ఆయన బీజేపీలో చేరి కాషాయ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా బండారు శివకేశవ మాట్లాడుతూ.. అనేక పార్టీల్లో వ్యక్తి పూజతో రాజకీయాలు కొనసాగుతున్నాయని, సమాజ శ్రేయస్సు, దేశ భద్రత కోసం పాటుపడేది భారతీయ జనతా పార్టీ మాత్రమేనని తెలిపారు. తనలో మొదటి నుంచే ఆర్ఎస్ఎస్ భావజాలం మెండుగా ఉండేదని, మాతృ సంస్థలో చేరడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. పార్టీ అభివృద్ధి కోసం సర్వశక్తులూ ఒడ్డి పనిచేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు నాగోతు రమేష్ నాయుడు, జిల్లా అధ్యక్షుడు జంగటి వెంకటసుబ్బారెడ్డి, దయాకర్ రెడ్డి, శశిభూషణ్ రెడ్డి, చేకూరి శారద, కోడూరు మల్లికార్జున, లక్ష్మీనారాయణ రెడ్డి, మల్లికార్జున్ రెడ్డి, వీవీ చలపతి తదితరులు పాల్గొన్నారు.

# గురజాడ రచనలు చిరస్మరణీయం

**- ప్రజానాట్యమండలి రాష్ట్ర కమిటీ సభ్యులు సిపి రమణ**



కడప, సెప్టెంబర్ 21: కదిలించే వార్త

సామాన్యులకు అర్థమయ్యే వాడుక భాషలో రచనలు చేసి తెలుగు సాహిత్యంలో గురజాడ అప్పారావు ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నారని ప్రజానాట్యమండలి రాష్ట్ర కమిటీ సభ్యులు సీపీ రమణ అన్నారు. కడప నగరం పాతకడపలోని జడ్పీహెచ్ పాఠశాలలో గురజాడ జయంతి సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. గురజాడ రచించిన కన్యాశుల్కం నాటకం సామాజిక దురాచారాలను ప్రశ్నించడంతో పాటు వాడుక భాషకు ప్రాధాన్యం కల్పించిందన్నారు. దేశమంటే మట్టి కాదోయ్.. దేశమంటే మనుషులోయ్ వంటి సందేశాలతో ప్రజల్లో దేశభక్తి, సామాజిక చైతన్యాన్ని పెంపొందించారని తెలిపారు. స్త్రీ విద్య, స్త్రీ సాధికారత, మాతృభాషలో విద్యాబోధన వంటి అంశాలను గురజాడ తన రచనల ద్వారా సమాజానికి చాటి చెప్పారని పేర్కొన్నారు. ముత్యాల సరాలు, పుత్తడి బొమ్మ పూర్ణమ్మ, దిద్దుబాటు వంటి రచనలతో సాహిత్యంలో కొత్త ఒరవడిని తీసుకొచ్చారని సీపీ రమణ వివరించారు. 1862 సెప్టెంబర్ 21న జన్మించిన గురజాడ 1915 నవంబర్ 30న కన్నుమూశారని తెలిపారు.అనంతరం చెకుముకి పరీక్షల్లో విజేతలకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విశ్వభారతి, ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# జగ్గంపేటలో 'వెన్నుపోటు ప్రభుత్వం.. వెన్నుపోటు పాలనపై పోరు'







**-కూటమి ప్రభుత్వంపై మాజీ మంత్రి తోట నరసింహం విమర్శలు**

జగ్గంపేట, సెప్టెంబర్ 21(కదిలించే వార్త) :

జగ్గంపేట బాలాజీ ఫంక్షన్ హాల్‌లో వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో 'వెన్నుపోటు ప్రభుత్వం.. వెన్నుపోటు పాలనపై పోరు' కార్యక్రమం నిర్వహించారు. జగ్గంపేట మండల పార్టీ అధ్యక్షుడు రావుల గణేష్ రాజా అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి, జగ్గంపేట నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి తోట నరసింహం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా తోట నరసింహం మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కూటమి ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం వైఎస్సార్‌సీపీ ప్రజల తరఫున పోరాటం కొనసాగిస్తుందని తెలిపారు. వాలంటీర్లకు నెలకు రూ.10 వేల వేతనం ఇస్తామని హామీ ఇచ్చి, అధికారంలోకి వచ్చిన తర్వాత వాలంటీర్ వ్యవస్థను రద్దు చేశారని ఆయన ఆరోపించారు. అలాగే, నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర సందర్భంగా రూపొందించిన 'రెడ్ బుక్' ఆధారంగా వైఎస్సార్‌సీపీ కార్యకర్తలపై కక్షసాధింపు చర్యలు జరుగుతున్నాయని తోట నరసింహం ఆరోపించారు. తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదంలో జంతువుల కొవ్వు కలిసిందంటూ గతంలో టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు, జనసేన అధినేత పవన్ కల్యాణ్ చేసిన ఆరోపణలపై కూడా ఆయన స్పందించారు. దర్యాప్తు వివరాలు జంతువుల కొవ్వు కలిసినట్లు నిర్ధారించలేదని పేర్కొంటూ, తిరుమల వంటి పవిత్రమైన అంశాలను రాజకీయాలకు ఉపయోగించకూడదని అన్నారు. ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు ప్రజలతో కలిసి పనిచేయాలని తోట నరసింహం పిలుపునిచ్చారు. ఘనంగా సన్మానం జగ్గంపేట మండల జడ్పీటీసీ ఒమ్మి బిందు మాధవి రఘురాం, ఎంపీపీ అత్తులూరి నాగబాబు, ఎంపీటీసీల పదవీకాలం పూర్తవుతున్న సందర్భంగా వారిని కార్యక్రమంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఒమ్మి రఘురాం, రావుల గణేష్ రాజా, కరటూరి వీర్రాజు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# పవన్ కల్యాణ్ సమక్షంలో జనసేనలో చేరిన వరుపుల సుబ్బారావు

**-మాజీ ఎమ్మెల్యే సుబ్బారావుని పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్**

**-ఆయనతో పాటు జనసేనలో చేరిన కుమారులు సూరిబాబు,రాజబాబు**





ప్రత్తిపాడు సెప్టెంబర్ 21 (కదిలించే వార్త) :

ప్రత్తిపాడు మాజీ ఎమ్మెల్యే,సీనియర్ రాజకీయ నాయకుడు వరుపుల సుబ్బారావు జనసేన పార్టీలో చేరారు.సోమవారం జనసేన అధినేత పవన్ కల్యాణ్ సమక్షంలో పిఠాపురంలో ఆయన జనసేన కండువా కప్పుకున్నారు.1983లో కాంగ్రెస్ పార్టీతో రాజకీయ ప్రస్థానం ప్రారంభించిన వరుపుల సుబ్బారావు ప్రత్తిపాడు నియోజకవర్గం నుంచి ఏడు సార్లు ఎన్నికల బరిలో నిలిచి రెండుసార్లు ఎమ్మెల్యేగా విజయం సాధించారు.2004లో కాంగ్రెస్ పార్టీ తరఫున,2014లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు.గతంలో జిల్లా కేంద్ర సహకార బ్యాంకు (డీసీసీబీ) చైర్మన్‌గా కూడా పనిచేశారు.పార్టీలకు అతీతంగా అందరితో సత్సం బంధాలు కొనసాగిస్తూ అజాతశత్రువుగా గుర్తింపు పొందారు. 2024లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ప్రత్తిపాడు నుంచి పోటీ చేసిన ఆయన,తాజాగా ఆ పార్టీకి రాజీనామా చేసి జనసేనలో చేరారు.ఆయనతో పాటు కుమారులు వరుపుల సుబ్బారావు, వరుపుల రాజబాబు,కత్తిపూడికి చెందిన గాబు కృష్ణ జనసేనలో చేరారు. కూటమి చేస్తున్న ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలు ఆకర్షితులై పార్టీలో చేరినట్టు సుబ్బారావు తెలిపారు.. పవన్ కళ్యాణ్ ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తూ ప్రత్తిపాడు నియోజకవర్గంలో జనసేన పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు.ఈ చేరికలు ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్,కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ, కాకినాడ జిల్లా జనసేన అధ్యక్షులు తుమ్మల బాబు ఆధ్వర్యంలో జరిగాయి.

# ఏలేశ్వరంలో ఘనంగా 9వ జాతీయ పోషణ మాసోత్సవాలు







**-అంగన్వాడీ కేంద్రాలపై వస్తున్న వార్తా కథనాల నేపథ్యంలో**

**-కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా అధికారి సి హెచ్ లక్ష్మి**

ఏలేశ్వరం,సెప్టెంబర్ 21 (కదిలించే వార్త) :

ఏలేశ్వరం పట్టణంలో 9వ జాతీయ పోషణ మాసోత్సవాలను సోమవారం ఘనంగా నిర్వహించారు.కాకినాడ జిల్లాలో అంగన్వాడీ కేంద్రాలపై వస్తున్న వార్తా కథనాల నేపథ్యంలో జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ మరియు సాధికారత అధికారిణి సి హెచ్ లక్ష్మి ఏలేశ్వరంలోని 8, 14వ అంగన్వాడీ కేంద్రాలను తనిఖీ చేశారు. కేంద్రాల్లో పిల్లలకు అందుతున్న సేవలు, పోషకాహార పంపిణీ, రికార్డుల నిర్వహణ తదితర అంశాలను పరిశీలించారు.అనంతరం 9వ వార్డు నెయ్యిలపేట రామాలయంలో నిర్వహించిన 9వ జాతీయ పోషణ మాసోత్సవ కార్యక్రమానికి సి హెచ్ లక్ష్మి హాజరయ్యారు.ఈ సందర్భంగా గర్భిణులు, బాలింతలు, చిన్నారుల తల్లులకు పోషకాహారం, ఆరోగ్యం, పరిశుభ్రతపై అవగాహన కల్పించారు.గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు సమతుల్యమైన పోషకాహారం అందించడం ద్వారా పోషకాహార లోపాన్ని నివారించవచ్చని వివరించారు.అంగన్వాడీ కేంద్రాల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న సేవలను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.సీడీపీఓ పద్మావతి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సూర్యకుమారి, పట్టణ వార్డు మహిళా సంరక్షణ కార్యదర్శులు ఎస్ ప్రవల్లిక,ఎ సాయి తులసి, ఏఎన్ఎంలు వెంకటలక్ష్మి,యమున,ఆశా కార్యకర్తలు వరలక్ష్మి,శాంతి,అంగన్వాడీ సిబ్బంది, గర్భిణులు, బాలింతలు,చిన్నారుల తల్లులు పాల్గొన్నారు.

# జగ్గంపేటలో నూతన జైపూర్ స్వీట్ స్టాల్ ప్రారంభం

జగ్గంపేట,సెప్టెంబర్ 21 (కదిలించే వార్త):

స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ ఆవరణలో లక్ష్మీ గ్రూప్ వారి నూతన జైపూర్ స్వీట్ స్టాల్ ప్రారంభోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జగ్గంపేట మండల మాజీ వైస్ ఎంపీపీ మారిశెట్టి భద్రం, జగ్గంపేట నియోజకవర్గ బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు వేములకొండ జోగారావు, టౌన్ టీడీపీ అధ్యక్షుడు పాండ్రంగి రాంబాబు, అన్నవరం దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యుడు పాలచర్ల నాగేంద్ర చౌదరి హాజరై రిబ్బన్ కట్ చేసి షాపును ప్రారంభించి, మొదటి కొనుగోలు చేశారు.అనంతరం షాపు యజమాని భారత్ మాలి వచ్చిన అతిథులను ఘనంగా సత్కరించారు. నూతన వ్యాపారం దినదినాభివృద్ధి చెందాలని అతిథులు ఆకాంక్షించారు.ఈ సందర్భంగా యజమాని భారత్ మాలి మాట్లాడుతూ 1971 నుండి అంటే దాదాపు 55 సంవత్సరాలుగా





తండ్రి శోగా రామ్ ఈ సంస్థను విజయవంతంగా నడుపుతున్నారని తెలిపారు.పాత షాపు వెనుక వైపు ఆర్టీసీ కాంప్లెక్స్ లోనే నూతనంగా ఈ వ్యాపారాన్ని ప్రారంభిస్తున్నామని అన్నారు.స్వచ్ఛతకు, నాణ్యతకు పెట్టింది పేరుగా నిలుస్తామని, ఎప్పటికప్పుడు తాజాగా, హైజీనిక్‌గా స్వీట్స్, హాట్స్ లభిస్తాయని చెప్పారు. వివాహాది శుభకార్యాలకు ఆర్డర్ పై స్వీట్స్, హాట్స్ హోల్ సేల్ రేట్లకే అందజేస్తామని ప్రకటించారు.ఈ కార్యక్రమంలో మారిశెట్టి రాధా, రాయి సాయి, బొండా రాజేష్, కొత్త ప్రసాద్, సందక శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# భాష్యంలో అగ్నిప్రమాదాలపై అవగాహన మాక్ డ్రిల్





జగ్గంపేట సెప్టెంబర్ 21 (కదిలించే వార్త)

జగ్గంపేటలోని భాష్యం ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో సోమవారం అగ్నిప్రమాదాల నివారణ, ప్రాణనష్టం జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విద్యార్థులకు ప్రత్యేక అవగాహన సదస్సు మరియు మాక్ డ్రిల్ (నమూనా ప్రదర్శన) నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఫైర్‌మెన్ కమ్ రైటర్ డి. నానాజీ, లీడింగ్ ఫైర్ ఫైటర్ ఆర్. చంద్రశేఖర్ విద్యార్థులకు, ఉపాధ్యాయులకు అగ్నిప్రమాదాలపై కీలక సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఫైర్‌మెన్ కమ్ రైటర్ డి. నానాజీ మాట్లాడుతూ, అగ్నిప్రమాదాలు సంభవించినప్పుడు కంగారు పడకుండా సంయమనంతో వ్యవహరించాలని కోరారు. ముఖ్యంగా పాఠశాలలు, నివాస గృహాలలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ లేదా గ్యాస్ లీకేజీల వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని, అటువంటి సమయంలో అనుసరించాల్సిన ప్రాథమిక రక్షణ పద్ధతులను ఆయన వివరించారు. నిరంతరం అప్రమత్తంగా ఉండడం ద్వారా పెద్ద ప్రమాదాలను నివారించవచ్చని పేర్కొన్నారు.అనంతరం లీడింగ్ ఫైర్ ఫైటర్ ఆర్. చంద్రశేఖర్ మాట్లాడుతూ, అగ్నిప్రమాదం జరిగిన వెంటనే ఫైర్ స్టేషన్‌కు సమాచారం అందించాలని కోరారు. ప్రమాద సమయంలో భవనాల నుంచి సురక్షితంగా బయటకు వచ్చే మార్గాలను (ఎగ్జిట్ రూట్స్) విద్యార్థులకు వివరించారు. అందుబాటులో ఉన్న అగ్నిమాపక పరికరాలను (ఫైర్ ఎక్స్‌టింగిషర్స్) ఎలా ఉపయోగించాలో ఆయన ప్రాక్టికల్‌గా చేసి చూపించారు. ఈ కార్యక్రమంలో భాగంగా అగ్నిమాపక సిబ్బంది విద్యార్థుల సమక్షంలో లైవ్ మాక్ డ్రిల్ నిర్వహించారు. ప్రమాదం జరిగినప్పుడు మంటలను ఎలా అదుపు చేయాలో ప్రత్యక్షంగా ప్రదర్శించి చూపించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు. అగ్నిమాపక శాఖ వారు అందించిన ఈ అవగాహన తమకు ఎంతో ఉపయోగకరంగా ఉందని పాఠశాల యాజమాన్యం ధన్యవాదాలు తెలిపింది.

# గండేపల్లి మండలం ఎంపీపీ, ఎంపీటీసీలకు ఘన సన్మానం

-తోట నరసింహ, జమీల్ ముఖ్య అతిథులుగా హాజరు

గండేపల్లి, సెప్టెంబర్ 21 (కదిలించే వార్త) :

గండేపల్లి మండల అభివృద్ధి, పరిపాలనలో తమవంతు పాత్ర పోషించిన మండల ఎంపీపీ, ఎంపీటీసీలను వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా సన్మానించారు. రామకుర్తి మూర్తి ఆధ్వర్యంలో మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నిర్వహించిన ఈ కార్యక్రమానికి జగ్గంపేట నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ తోట నరసింహ, నియోజకవర్గ పరిశీలకులు జమీల్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మండల ఎంపీపీ చల్లగళ్ల పద్మనాభుడు (దొరబాబు)తో పాటు ఎంపీటీసీలను శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. మండల పరిపాలనలో ప్రజాప్రతినిధులు పోషించిన పాత్రను నాయకులు కొనియాడారు. ముఖ్యంగా ఎంపీపీ చల్లగళ్ల పద్మనాభుడు (దొరబాబు) మండల అభివృద్ధి, పరిపాలనలో కీలకంగా వ్యవహరించారని పేర్కొంటూ ఆయన సేవలను



అభినందించారు. గ్రామాల్లో ప్రజల సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేయడంతో పాటు అభివృద్ధి కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధుల భాగస్వామ్యం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమానికి గండేపల్లి మండలంలోని అన్ని గ్రామాల నుంచి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో



హాజరయ్యారు. ఎంపీపీ, ఎంపీటీసీల సన్మాన కార్యక్రమం సందర్భంగా నాయకులు, కార్యకర్తల్లో ఉత్సాహం నెలకొంది. మండల స్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉంటూ గ్రామాల అభివృద్ధికి నిరంతరం కృషి చేయాలని ఈ సందర్భంగా నాయకులు పేర్కొన్నారు. రామకుర్తి మూర్తి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమం ఘనంగా జరిగింది.

# యువనేత నారా లోకేష్ పర్యటనకు సర్వం సిద్ధం











- పసుపు మయంగా మారిన రాప్తాడు నియోజకవర్గ కేంద్రం
- నేడు ఎన్టీఆర్, పరిటాల రవి విగ్రహాల ఆవిష్కరణ, కార్యకర్తల సమావేశం
- రాప్తాడులో భారీ బైక్ ర్యాలీ నిర్వహించిన పరిటాల శ్రీరామ్
- పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన శ్రీనివాస్ రెడ్డి, పరిటాల సునీత, పార్థసారథి, రాజు, శ్రీరామ్
- వేలాదిగా కార్యకర్తలు తరలిరానున్నారన్న నాయకులు

రాప్తాడు నియోజకవర్గం, కదిలించే వార్త, సెప్టెంబర్ 21 :

రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ రాప్తాడు పర్యటనకు ఏర్పాట్లన్నీ సిద్ధమయ్యాయి. మంగళవారం రోజు మంత్రి నారా లోకేష్ రాప్తాడుకు రానున్న నేపథ్యంలో... ఈ పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లు భారీ స్థాయిలో నిర్వహించారు. రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జ్ పరిటాల శ్రీరామ్ ఆధ్వర్యంలో గత వారం రోజులపాటు ఎంతో శ్రమించి ఏర్పాట్లను పూర్తి చేశారు. మంగళవారం ఉదయం ముందుగా నారా లోకేష్ రాప్తాడుకు చేరుకోగానే వేలాది మంది కార్యకర్తలతో భారీ ర్యాలీ నిర్వహించనున్నారు. అనంతరం తెలుగుదేశం పార్టీ రూపకర్త విశ్వవిఖ్యాత ఎన్టీఆర్ విగ్రహంతో పాటు మాజీ మంత్రి పరిటాల రవీంద్ర కాంస్య విగ్రహాలను ఆవిష్కరించనున్నారు. ఆ తర్వాత నియోజకవర్గ కార్యకర్తలతో సమావేశం కానున్నారు. రాప్తాడు నియోజకవర్గ కేంద్రం మొత్తం పసుపు మయంగా మారింది. లోకేష్ పర్యటన ఏర్పాట్లను ఉమ్మడి అనంతపురం జిల్లా జోనల్ కోఆర్డినేటర్ శ్రీనివాసరెడ్డి, సత్యసాయి జిల్లా టీడీపీ అధ్యక్షుడు ఎమ్మెస్ రాజు, ఎమ్మెల్యే పరిటాల సునీత, హిందూపురం ఎంపీ పార్థసారథి, ధర్మవరం టీడీపీ ఇన్ ఛార్జ్ పరిటాల శ్రీరామ్ ఇతర నాయకులతో కలసి పరిశీలించారు. విగ్రహాలు ఏర్పాటు చేసిన స్థలాన్ని, కార్యకర్తల సమావేశ స్థలాన్ని, భోజన ఏర్పాట్లు, పార్కింగ్ వంటి అన్ని అంశాలను వారు పరిశీలించారు. సోమవారం సాయంత్రం పరిటాల శ్రీరామ్ తెలుగుదేశం పార్టీ శ్రేణులతో రాప్తాడులో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. జై నారా లోకేష్, జై తెలుగుదేశం అన్న నినాదాలతో రాప్తాడు మారుమ్రోగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ మంత్రి నారా లోకేష్ రాక కోసం నియోజకవర్గంలో ప్రతి కార్యకర్త ఎదురుచూస్తున్నారని అన్నారు. ఎన్టీఆర్ పరిటాల రవి విగ్రహాల ఆవిష్కరణకు హాజరు కావాలని ఎంతో ఉత్సాహంగా ఉన్నారన్నారు. ఇప్పటికే ఏర్పాట్లు అన్ని పూర్తి చేశామని ముందుగా ర్యాలీ నిర్వహిస్తారని ఆ తర్వాత విగ్రహాల ఆవిష్కరణ ఉంటుందని చెప్పారు. కార్యకర్తలతో కూడా సమావేశమై వారిని ఉద్దేశించి మాట్లాడుతారని అన్నారు. ఎంపీ పార్థసారథి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత జరుగుతున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల పట్ల ప్రజలు ఎంతో సంతోషంగా ఉన్నారన్నారు. మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో విద్యాశాఖ అద్భుతంగా పనిచేస్తోందని అన్నారు. ఆయన ఆధ్వర్యంలో లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులు వస్తున్నాయన్నారు. జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ గా తొలిసారిగా ఆయన రాప్తాడు రానున్న నేపథ్యంలో పార్టీ శ్రేణులు ఉత్సాహంగా ఎదురుచూస్తున్నారన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల ఇది ఎంతో ప్రాధాన్యత సంతరించుకుందని చెప్పారు. జోనల్ కోఆర్డినేటర్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ యువనేత నారా లోకేష్ వర్కింగ్ ప్రెసిడెంట్ బాధ్యతలు తీసుకున్న తర్వాత తొలిసారి రాప్తాడుకు వస్తున్నారని చెప్పారు. ఈయన పర్యటనకు సంబంధించి ఎమ్మెల్యే పరిటాల సునీత, శ్రీరామ్ ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు చేశారన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో 100% విజయం సాధించే విధంగా మంత్రి నారా లోకేష్ దిశా నిర్దేశం చేయనున్నారని చెప్పారు. పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ ఈ విగ్రహాల ఆవిష్కరణకు మంత్రి నారా లోకేష్ రావడం చాలా సంతోషంగా ఉందన్నారు ప్రతి ఒక్కరి భాగస్వామ్యంతో ఈ విగ్రహాల ఏర్పాటు జరుగుతుందన్నారు. ఇది నా కార్యక్రమంగా ప్రతి ఒక్క కార్యకర్త భావిస్తున్నారని.. వేలాదిగా ఈ కార్యక్రమంలో పాల్గొనబోతున్నారని చెప్పారు.

# 16వ జాతీయ వినియోగదారుల సదస్సు విజయవంతంపై కమిషనర్ కే. కన్నబాబు, ఐఏఎస్ ప్రశంసలు

విజయవాడ, కదిలించే వార్త, సెప్టెంబర్ 21 :

సత్యసాయి జిల్లా పుట్టపర్తి కేంద్రంగా నిర్వహించిన 16వ జాతీయ వినియోగదారుల సదస్సు విజయవంతంగా నిర్వహించడంపై ఆంధ్రప్రదేశ్ సివిల్ సప్లైస్ అండ్ కన్స్యూమర్ అఫైర్స్ కమిషనర్ శ్రీ కే. కన్నబాబు, ఐఏఎస్ రాష్ట్ర వినియోగదారుల సంఘాల సమాఖ్య (CAPCO) చైర్మన్ జి సురేష్ కుమార్ ను అభినందించారు. సోమవారం విజయవాడలోని సివిల్ సప్లైస్ రాష్ట్ర కార్యాలయంలో శ్రీ సురేష్ కుమార్, శ్రీ సత్యసాయి జిల్లాకు చెందిన వినియోగదారుల సంఘాల ప్రతినిధులతో కలిసి కమిషనర్ శ్రీ కే. కన్నబాబు, ఐఏఎస్‌ను, అలాగే సివిల్ సప్లైస్ డైరెక్టర్ శ్రీమతి శ్రీవాస్ నూపూర్ అజయ్ కుమార్, ఐఏఎస్ ని కలిసి సదస్సు విజయవంతానికి అందించిన సహకారానికి కృతజ్ఞతలు తెలిపి మెమొంటోను అందజేశారు. ఈ సందర్భంగా కమిషనర్ శ్రీ కే. కన్నబాబు మాట్లాడుతూ, వినియోగదారుల హక్కులు, ఆహార భద్రత, నాణ్యత ప్రమాణాలు, వినియోగదారుల అవగాహన వంటి అంశాలపై రాష్ట్రవ్యాప్తంగా మరిన్ని కార్యక్రమాలు నిర్వహించాల్సిన అవసరం ఉందని తెలిపారు. రాష్ట్రంలోని వివిధ వినియోగదారుల సంఘాలను ఒక వేదికపైకి తీసుకువచ్చి త్వరలో ఒక ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేయనున్నట్లు ఆయన వెల్లడించారు.

-18 రాష్ట్రాల నుంచి వినియోగదారుల సంఘాల ప్రతినిధుల హాజరు



సత్యసాయి జిల్లా పుట్టపర్తి కేంద్రంగా ఈ నెల 12, 13 తేదీలలో నిర్వహించిన 16వ జాతీయ వినియోగదారుల సదస్సును కాన్ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ కన్స్యూమర్ ఆర్గనైజేషన్స్ (CAPCO) మరియు కన్స్యూమర్ కోఆర్డినేషన్ కౌన్సిల్ (CCC), న్యూఢిల్లీ సంయుక్తంగా నిర్వహించాయి. ఆంధ్రప్రదేశ్ వినియోగదారుల వ్యవహారాలు, ఫుడ్ అండ్ సివిల్ సప్లైస్ శాఖతో పాటు బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ (BIS) సహకారంతో నిర్వహించిన ఈ జాతీయ సదస్సుకు ఆంధ్రప్రదేశ్‌లోని వివిధ జిల్లాల నుంచి మాత్రమే కాకుండా దేశవ్యాప్తంగా 18 రాష్ట్రాలకు చెందిన వినియోగదారుల సంఘాల ప్రతినిధులు హాజరయ్యారు. ఆంధ్రప్రదేశ్‌లో మొట్టమొదటిసారిగా ఇంత విస్తృత స్థాయిలో జాతీయ వినియోగదారుల సదస్సు నిర్వహించడం వినియోగదారుల ఉద్యమానికి ఒక ముఖ్యమైన కార్యక్రమంగా నిలిచిందని CAPCO



ప్రతినిధులు తెలిపారు. సదస్సు విజయవంతానికి ప్రభుత్వ శాఖలు, వినియోగదారుల సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు మరియు వివిధ రాష్ట్రాల నుంచి హాజరైన ప్రతినిధులు అందించిన సహకారానికి జూబ్రాజూ చైర్మన్ శ్రీ సురేష్ కుమార్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం కమిషనర్ శ్రీ కే. కన్నబాబు, ఐఏఎస్, జూబ్రాజూ చైర్మన్ శ్రీ సురేష్ కుమార్‌ను దుశ్శాలువతో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా వినియోగదారుల సంఘం ప్రతినిధి శ్రీ మాలపాక భాస్కర్, ధర్మవరం వినియోగదారుల సంఘం అధ్యక్షులు శ్రీ చిన్నతిమి చిన్నప్ప, శ్రీ సత్యసాయి జిల్లా విజిలెన్స్ కమిటీ సభ్యులు శ్రీ పళ్లెం జనార్ధన్, కొత్తచెరువు వినియోగదారుల సంఘం అధ్యక్షులు శ్రీ కేశవ తదితరులు పాల్గొన్నారు.

# చంద్రప్రభ వాహనంపై మురళీ కృష్ణుడి అలంకారంలో శ్రీ మలయప్ప



తిరుమల కదిలించే వార్త 21 సెప్టెంబర్

తిరుమల శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవాలలో ఏడో రోజు సోమవారం రాత్రి శ్రీ మలయప్పస్వామివారు చంద్రప్రభ వాహనంపై మురళీకృష్ణుడి అలంకారంలో భక్తులను కటాక్షించారు. వాహన సేవ సమయంలో వర్షం పడటంతో ఘటాటోపంలో స్వామివారు భక్తులకు దర్శనమిచ్చారు చంద్రప్రభ వాహనం -- సకలతాపహారం చంద్రుడు శివునికి శిరోభూషణమైతే ఇక్కడ శ్రీహరికి వాహనంగా ఉండడం విశేషం. చంద్రప్రభ వాహనంపై స్వామిని చూడగానే భక్తుల మనసు ఉప్పొంగుతుంది. భక్తుల కళ్లు వికసిస్తాయి. భక్తుల హృదయాల నుండి అనందరసం స్రవిస్తుంది. ఆధ్యాత్మిక, ఆదిభౌతిక, ఆది దైవికమనే మూడు తాపాలను ఇది నివారిస్తుంది. వాహన సేవలో తిరుమల శ్రీశ్రీశ్రీ పెద్దజీయర్‌స్వామి, తిరుమల శ్రీశ్రీశ్రీ చిన్నజీయర్‌స్వామి, టీటీడీ ఈవో శ్రీ ముద్దాడ రవిచంద్ర, అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి, సీవీఎస్వో మురళీకృష్ణ,



పలువురు బోర్డు సభ్యులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఔటర్ రింగ్‌రోడ్డుపై అక్రమ కట్టడాలపై చర్యలు తీసుకోవాలి

-జాతీయ మానవ హక్కుల పరిరక్షణ సమితి కడప జిల్లా అధ్యక్షుడు సిహెచ్ నరసింహులు డిమాండ్

కడప సెప్టెంబర్ 21 కదిలించే వార్త



నగర ఔటర్ రింగ్‌రోడ్డు ఇరువైపులా వెలసిన అక్రమ కట్టడాలపై అధికారులు సమగ్ర విచారణ చేపట్టి, నిబంధనలు ఉల్లంఘించిన నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని జాతీయ మానవ హక్కుల పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షుడు సి.హెచ్. నరసింహులు డిమాండ్ చేశారు. ఊటుకూరు సర్కిల్ నుంచి జెఎంజి సర్కిల్ వరకు ఆర్అండ్‌బీ స్థలాలు, రోడ్డు మార్జిన్‌లను ఆక్రమించి పలు నిర్మాణాలు చేపట్టారని ఆయన ఆరోపించారు. అనుమతులు, ప్రభుత్వ స్థలాల ఆక్రమణపై క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహించాలని కోరారు. భవిష్యత్తులో ట్రాఫిక్ సమస్యలు, ప్రమాదాలు, రహదారి విస్తరణకు ఇబ్బందులు తలెత్తకుండా రెవెన్యూ, మున్సిపల్, ఆర్అండ్‌బీ అధికారులు సంయుక్తంగా పరిశీలించి చర్యలు తీసుకోవాలని నరసింహులు కోరారు.

## రూ.91,000 లకు వినాయక లడ్డూ వినాయక కవ్వ లడ్డు-48,500లు

కడప సెప్టెంబరు 21 కదిలించే వార్త



కడప నగరం మృత్యుంజయ కుంట రాజుల వీధిలోని నేతాజీ సుభాష్ చంద్ర బోస్ యూత్ 26 వ వినాయక చవితి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో లడ్డూ వేలంపాటలో లడ్డూ రూ.91,000లకు పలికింది. జగదాబి.లక్ష్మి ఆమె భర్త జగదాబి.వెంకటరాజు ,కుమారుడు జగదాబి. తరుణ్ కుమార్ రాజులు ఈ లడ్డూను దక్కించుకున్నారు.అదే విధంగా గణపతి కవ్వ లడ్డును మృత్యుంజయ కుంట రాజుల వీదిలోని రాయల్ పూడి బాబీ 48,500 కవ్వ లడ్డును దక్కించుకున్నారు. లడ్డు సొంతం చేసుకోవడం అదృష్టంగా భావిస్తున్నామని వారు తెలిపారు. అనంతరం ఊరేగింపు కార్యక్రమం ఘనంగా జరిగిందని కార్య నిర్వాహకులు తెలిపారు.

## అచ్యుత్ విండోస్, ఇంటీరియర్ అందుబాటులోకి



కడప సెప్టెంబర్ 21 కదిలించే వార్త

కడప నగరం జిల్లా పరిషత్ షాపింగ్ కాంప్లెక్స్ లో చింతకొమ్మదిన్నె మండలం, యు గోపులాపురం మాజీ సర్పంచ్ ప్రొప్రేటర్ రమణారెడ్డి ఆధ్వర్యంలో నూతన అచ్యుత విండోస్ అండ్ ఇంటీరియల్ ఆఫీస్ ను సోమవారం పుత్తా నరసింహ రెడ్డి పూజ కార్యక్రమాలతో ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా టెక్నాలజీని ఉపయోగించి గృహ సముదాయాలకు అనేక బిల్డింగులకు కావలసిన విండోస్ అండ్ ఇంటీరియర్ మా వద్ద కలవని తెలిపారు. మ్యానుఫ్యాక్చరింగ్ కడప ఇండస్ట్రియల్ ఎస్టేట్ నందు కలదని, ఏ విధమైన డిజైన్ అయినా ఆర్డర్ను బట్టి కూడా చేసి ఇవ్వగలమని తెలిపారు. కడప నగరంలో లేటెస్ట్ తగ్గట్టుగా ప్రజల అభిరుచికి అనుగుణంగా వర్క్ చేసి ఇవ్వగలమని ప్రజలు మా సేవలను ఉపయోగించుకోవాలని తెలిపారు . ఈ కార్యక్రమంలో గంధం మోహన్ బాబు, కృష్ణారెడ్డి, వీర్ ప్రసాద్ తాడిగొట్ల శ్రీనివాసులు, ఓబుల్ రెడ్డి, గోపాలకృష్ణారెడ్డి, వెంకటసుబ్బయ్య,మండల నాయకులు, అభిమానులు, పార్టీ కార్యకర్తలు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## గురజాడ అప్పారావు జయంతిని ఘనంగా నిర్వహించిన కాంగ్రెస్ శ్రేణులు

-సమాజం పురోగమించాలంటే మహిళ పురోగమించాలి

-జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు విజయ్ జ్యోతి



కడప సెప్టెంబర్ 21 కదిలించే వార్త

సమాజం పురోగమించాలంటే మహిళ పురోగమించాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు విజయ జ్యోతి అన్నారు. సోమవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గురజాడ అప్పారావు జయంతిని జిల్లా అధ్యక్షురాలు విజయ జ్యోతి ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నిర్వహించారు. సమాజం పురోగమించాలంటే మహిళ పురోగమించాలి అన్నది గురజాడ శాస్త్రీయ ప్రతిపాదన. లింగ వివక్ష, వేతన అసమానత, హింస, విద్య- ఉద్యోగాలలో అడ్డంకులు, సామాజిక ఒత్తిళ్లు 21వ శతాబ్దంలో కూడా మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలు. ఇవన్నీ చూస్తుంటే గురజాడ ఆకాంక్షలు ఇంకా పూర్తిగా నెరవేరలేదని అనిపిస్తుందన్నారు. మహిళ వస్తువు కాదు, వ్యక్తి, ఆమె స్వేచ్ఛ జీవి, ఆమె నిర్ణయాలు ఆమెవే అని ఆయన చెప్పిన రెండు శాశ్వత పాఠాలు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## పవన్ కల్యాణ్ సమక్షంలో జనసేనలో చేరిన చదలవాడ బాబీ

-పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్



కిర్లంపూడి సెప్టెంబర్ 21 (కదిలించే వార్త)

కిర్లంపూడి మండలానికి చెందిన రాజకీయ నాయకుడు, సామాజిక సేవకుడు చదలవాడ రాజ్ కుమార్ (బాబీ) జనసేన పార్టీలో చేరారు. సోమవారం పిఠాపురంలో ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ సమక్షంలో జనసేన కండువా కప్పుకున్నారు. సుమారు 25 ఏళ్లుగా రాజకీయాల్లో కొనసాగుతున్న బాబీ వివిధ రాజకీయ,సామాజిక కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్నారు. 2003 నుంచి 2014 వరకు కాంగ్రెస్ పార్టీలో నీటి సంఘం అధ్యక్షుడిగా పనిచేశారు. 2014 నుంచి 2019 వరకు తెలుగుదేశం పార్టీ హయాంలో ఏలేరు ప్రాజెక్టు డైరెక్టర్‌గా బాధ్యతలు నిర్వహించారు. 2019 నుంచి 2024 వరకు కిర్లంపూడి కోఆపరేటివ్ సొసైటీ చైర్మన్‌గా సేవలందించారు. 2010 నుంచి 2025 వరకు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఖోఖో అసోసియేషన్ వైస్ చైర్మన్‌గా కొనసాగారు. కరోనా సమయంలో చలమలశెట్టి సునీల్ సహకారంతో ఆక్సిజన్ సిలిండర్లు ఏర్పాటు చేయడంతో పాటు నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. పేదలకు ఇళ్ల స్థలాలు ఇప్పించడం,ఇళ్లు నిర్మించి ఇవ్వడం,వికలాంగులు,వృద్ధులకు పింఛన్లు ఇప్పించడం, వైద్య సదుపాయాలు కల్పించడం,ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక సాయం అందేలా కృషి చేశారు. క్రీడల అభివృద్ధిలోనూ బాబీ తనవంతు పాత్ర పోషించారు. ఆయన ఆధ్వర్యంలో 2018, 2019, 2021 సంవత్సరాల్లో రాష్ట్రస్థాయి ఖోఖో, కబడ్డీ పోటీలను నిర్వహించారు. జనసేన అధినేత పవన్ కల్యాణ్ ఆశయాలకు కట్టుబడి పనిచేయాలనే ఉద్దేశంతో జనసేనలో చేరినట్లు బాబీ తెలిపారు. కిర్లంపూడి మండలంలో జనసేన పార్టీ బలోపేతానికి తనవంతు కృషి చేస్తానని పేర్కొన్నారు.

## పవన్ కళ్యాణ్‌కు ఘన స్వాగతం పలికిన జనసేన నేతలు





జగ్గంపేట సెప్టెంబర్ 21 (కదిలించే వార్త)

పిఠాపురం నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలలో పాల్గొనేందుకు జిల్లాకు విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత కొణిదెల పవన్ కళ్యాణ్‌కు రాజమహేంద్రవరం విమానాశ్రయంలో జనసేన నేతలు ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా జగ్గంపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ రాజమహేంద్రవరం ఎయిర్‌పోర్ట్‌కు చేరుకుని మంత్రి కందుల దుర్గేష్, ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ తో కలిసి పవన్ కళ్యాణ్‌ను కలిసి స్వాగతం పలికారు.కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## లింగంపర్తిలో ఘనంగా వరసిద్ధి వినాయకుడి మహా అన్నసమారాధన

-3 వేల మంది భక్తులకు అన్నప్రసాద వితరణ





ఏలేశ్వరం,సెప్టెంబర్ 21(కదిలించే వార్త) :

కాకినాడ జిల్లా ఏలేశ్వరం మండలం లింగంపర్తి గ్రామంలోని గానుగ చెట్టు వీధిలో వేంచేసియున్న శ్రీ శ్రీ శ్రీ వరసిద్ధి వినాయక స్వామి నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి.తొమ్మిది రోజులుగా ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో స్వామివారికి నిత్య పూజలు,ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సోమవారం ఎనిమిదో రోజు మహా అన్నసమారాధన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.లింగంపర్తి గ్రామంతో పాటు చుట్టుపక్కల గ్రామాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు.సుమారు 3 వేల మంది భక్తులు అన్నప్రసాదాన్ని స్వీకరించారు.ఉత్సవాల్లో భాగంగా పదకొండో రోజైన గురువారం శ్రీ వరసిద్ధి వినాయక స్వామివారి నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు జ్యోతుల పెదబాబు,లింగంపర్తి సొసైటీ అధ్యక్షులు పెంటకోట మోహన్,మాజీ ఎమ్మెల్యే వరుపుల సుబ్బారావు,స్థానిక నాయకులు బ్యాంకు రాజు,వరసిద్ధి వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా గురజాడ అప్పారావు జయంతి వేడుకలులి






జగ్గంపేట సెప్టెంబర్ 21 (కదిలించే వార్త )

జగ్గంపేటలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో, కళాశాల ప్రిన్సిపాల్ డా.డి. చెన్నారావు ఆధ్వర్యంలో, తెలుగు శాఖాధిపతి డా.డి. సత్యలత ప్రముఖ తెలుగు కవి, రచయిత, సంఘ సంస్కర్త గురజాడ అప్పారావు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డా. డి. చెన్నారావు మాట్లాడుతూ, గురజాడ అప్పారావు తెలుగు సాహిత్యానికి అందించిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. "దేశమంటే మట్టి కాదోయ్, దేశమంటే మనుషులోయ్" అనే సందేశం ద్వారా దేశభక్తి, మానవతా విలువలను ప్రజల్లో పెంపొందించారని తెలిపారు. సమాజంలోని మూఢనమ్మకాలు, అసమానతలు, బాల్యవివాహాలు వంటి సామాజిక సమస్యలను తన రచనల ద్వారా ప్రశ్నించి, సంస్కరణలకు మార్గం చూపారని అన్నారు.తెలుగు శాఖాధిపతి డా. డి. సత్యలత మాట్లాడుతూ, గురజాడ అప్పారావు ఆధునిక తెలుగు సాహిత్యానికి మార్గదర్శకుడని, ఆయన రచనలు నేటి తరానికి కూడా ఎంతో స్ఫూర్తిదాయకమని వివరించారు."కన్యాశుల్కం" వంటి నాటకం ద్వారా సమాజంలోని దురాచారాలను ఎత్తిచూపి, సామాజిక చైతన్యాన్ని తీసుకువచ్చారని పేర్కొన్నారు. విద్యార్థులు గురజాడ సాహిత్యాన్ని అధ్యయనం చేసి ఆయన ఆశయాలను ఆచరణలో పెట్టాలని సూచించారు.ఈ సందర్భంగా విద్యార్థులు గురజాడ అప్పారావు జీవిత విశేషాలు, సాహిత్య సేవలు, సామాజిక సంస్కరణలపై ప్రసంగాలు చేశారు. ఆయన రచనలు, తెలుగు భాషాభివృద్ధికి చేసిన కృషిని స్మరించుకున్నారు. గురజుడ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు..

## ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ను కలిసిన వన్ టౌన్ నూతన సిఐ కరుణాకర్

-శాంతిభద్రతల విషయంలో రాజీ లేకుండా పని చేయాలని సూచించిన ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్



అనంతపురం, కదిలించే వార్త, సెప్టెంబర్ 21 :

అనంతపురం వన్‌టౌన్ నూతన సీఐగా బాధ్యతలు స్వీకరించిన కరుణాకర్ అనంతపురం శాసనసభ్యులు దగ్గుపాటి ప్రసాద్ ను ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నందు మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతపురం నగరంలో శాంతిభద్రతల పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరించేలా పోలీసు శాఖ సేవలు అందించాలని సూచించారు. శాంతిభద్రతల విషయంలో ఎలాంటి రాజీ లేకుండా నిష్పక్షపాతంగా విధులు నిర్వహిస్తూ, ప్రజల్లో పోలీసు శాఖపై మరింత నమ్మకాన్ని పెంపొందించేలా పనిచేయాలని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సిఐ కరుణాకర్ కు సూచించారు.

# నేడు ముఖ్యమంత్రి చే పట్టణ మౌలిక అభివృద్ధి పనులకు శంఖుస్థాపన.

-కమిషనర్ ఎం.జయకృష్ణ.

తిరుపతి కార్పొరేషన్ కదిలించే వార్త 21 సెప్టెంబర్



రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు పట్టణ మౌళిక అభివృద్ధికి హైబ్రిడ్ యాన్యూటీ మోడల్ (హామ్) పథకం కార్యక్రమాన్ని మంగళవారంకుప్పం నుండి విరుచ్యువల్ గా ప్రారంభిస్తారని నగరపాలక సంస్థ కమిషనర్ ఎం.జయకృష్ణ సోమవారం ఒక ప్రకటన లో తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్రంలోని వివిధ పట్టణ స్థానిక సంస్థల్లో (ULBs) పట్టణ మౌలిక వసతుల అభివృద్ధి కి 7,469 కోట్ల రూపాయల పరిపాలనా అనుమతిని మంజూరు చేసిందని తెలిపారు. ఇందులో తిరుపతి నగరపాలక సంస్థకు 106 కోట్లు కేటాయించిందని తెలిపారు. హామ్ కార్యక్రమం ద్వారా తిరుపతి నగరంలో రహదారులు, ట్రాఫిక్, కనెక్టివిటీ, వీధి దీపాలు, మీడియన్లు మరియు పార్కుల అభివృద్ధి చేయనున్నారు. దీంతో పట్టణ మౌలిక వసతులు మరింత బలోపేతం కానున్నాయని తెలిపారు. ఈ ప్రత్యక్ష ప్రసార కార్యక్రమం తిరుపతి నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో మహిళా విశ్వవిద్యాలయం ఇందిరా ప్రియదర్శిని ఆడిటోరియం నందు మంగళవారం ఉదయం 10.30 గంటలకు నిర్వహిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు, ప్రజలు పాల్గొననున్నారని తెలిపారు.

## పర్యావరణహితంగా గణేశ ఉత్సవాలు నిర్వహించిన వారికి ప్రశంసా పత్రాలు







అనంతపురం, కార్పొరేషన్, కదిలించే వార్త, సెప్టెంబర్ 21 :

వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని అనంతపురము నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో పర్యావరణహిత గణేశ ఉత్సవాల పోటీలు నిర్వహించారు. ప్రజల్లో పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించడం, పర్యావరణహిత పద్ధతుల్లో గణేశ ఉత్సవాలను నిర్వహించేలా ప్రోత్సహించడం ఈ పోటీల ముఖ్య ఉద్దేశ్యమని అధికారులు తెలిపారు. ఈ పోటీలలో భాగంగా మట్టి వినాయక విగ్రహాల ఏర్పాటు, సహజసిద్ధమైన వస్తువులతో అలంకరణలు, ప్లాస్టిక్ మరియు సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని నివారించడం, పర్యావరణహిత పద్ధతులను పాటించడం వంటి అంశాలకు ప్రాధాన్యత ఇచ్చారు. పర్యావరణహితంగా గణేశ ఉత్సవాలను నిర్వహిస్తూ పోటీలలో పాల్గొన్న కింది మండపాల నిర్వాహకులకు అనంతపురము నగర పాలక సంస్థ కమిషనర్ జశ్వంత రావు చేతుల మీదుగా Certificate of Appreciation (ప్రశంసా పత్రాలు) అందజేశారు. 1. గాయత్రి చౌక్ -- 1వ రోడ్డు 2. విఘ్నరాజా చౌక్ -- 2వ రోడ్డు 3. భవాని చౌక్ -- 3వ రోడ్డు 4. శ్రీ గణేష్ ఉత్సవ సమితి -- అరవింద్ నగర్ ఈ సందర్భంగా కమిషనర్ జశ్వంత రావు మాట్లాడుతూ, పండుగలను భక్తిశ్రద్ధలతో నిర్వహించడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు కూడా ప్రతి ఒక్కరూ ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. మట్టి వినాయక విగ్రహాల వినియోగం, సహజసిద్ధమైన అలంకరణలు, ప్లాస్టిక్ వినియోగాన్ని నివారించడం వంటి పర్యావరణహిత చర్యలను ప్రజలు భవిష్యత్తులో కూడా కొనసాగించాలని కోరారు. మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ డా. రాజా రవీంద్రనాథ్ చౌదరి మాట్లాడుతూ, పర్యావరణహిత గణేశ ఉత్సవాల నిర్వహణ ద్వారా ప్రజల్లో పర్యావరణ పరిరక్షణపై మరింత అవగాహన పెంపొందుతుందని తెలిపారు. పర్యావరణహిత పద్ధతులను పాటిస్తూ ఉత్సవాలను నిర్వహించిన మండపాల నిర్వాహకులను అభినందించారు.

# రెవెన్యూ విభాగంపై సమీక్షా సమావేశం





అనంతపురం, కార్పొరేషన్, కదిలించే వార్త, సెప్టెంబర్ 21 :

అనంతపురము నగర పాలక సంస్థ కమిషనర్ జశ్వంత రావు సోమవారం తన ఛాంబర్‌లో రెవెన్యూ విభాగంపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నగరపాలక సంస్థ పరిధిలో రెవెన్యూపన్నుల వసూళ్ల, పురోగతి మరియు పెండింగ్‌లో ఉన్న రెవెన్యూ సంబంధిత సేవలపై సమీక్ష నిర్వహించి, రెవెన్యూ అధికారులు మరియు రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లకు పలు ఆదేశాలు జారీ చేశారు. ్ర రేపటినుండి అడ్మినిస్ట్రేటివ్ సెక్రటరీలు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు మరియు రెవెన్యూ అధికారులు క్షేత్రస్థాయిలో విస్తృతంగా పర్యటిస్తూ ఇంటి పన్ను మరియు నీటి పన్ను బకాయిలను వసూలు చేయాలని కమిషనర్ ఆదేశించారు. క్షేత్రస్థాయిలో ప్రతి ఇంటిని సందర్శించి కొత్తగా నిర్మాణం చేపట్టిన భవనాలను, అదనంగా నిర్మించిన పోర్షన్లను మరియు Addition & Alteration చేసిన భవనాలను గుర్తించి, నిబంధనల మేరకు పన్నులను సక్రమంగా విధించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రెవెన్యూ విభాగానికి సంబంధించిన ఫిర్యాదులు మరియు పౌర సేవలను పెండింగ్‌లో ఉంచకుండా నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని ఆదేశించారు. నగరపాలక సంస్థ ఆదాయ వనరులను బలోపేతం చేయడంలో రెవెన్యూ వసూళ్లు కీలకమైనవని, నగర అభివృద్ధి కార్యక్రమాలకు అవసరమైన ఆదాయం సమకూరాలంటే అధికారులు, సిబ్బంది అంకితభావంతో పనిచేసి పన్నుల వసూళ్లను పెంచాలని కమిషనర్ సూచించారు. విధుల నిర్వహణలో అలసత్వం వహించినా, క్షేత్రస్థాయిలో పన్ను విధింపులో లోపాలు ఉన్నట్లు గుర్తించినా సంబంధిత సిబ్బందిపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని కమిషనర్ స్పష్టం చేశారు. ఈ సమీక్షా సమావేశంలో రెవెన్యూ ఆఫీసర్ సుజాత , రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు చంద్ర, కుల్లాయప్ప, రఘునాథరెడ్డి, పెద్దక్క, సీనియర్ అసిస్టెంట్ సునీల్ మరియు ఖాజా భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# దోమల బెడదతో కక్కలపల్లి రూరల్ ప్రజల అవస్థలు..!

-పారిశుధ్య నిర్వహణ గాలికి.. పంచాయతీల్లో వర్గపోరు.

-ఖాళీగా ఉన్న పంచాయతీ అభివృద్ధి అధికారుల పోస్టులు..

-ఇన్‌చార్జిల పర్యవేక్షణ పై ప్రజల్లో అసంతృప్తి అధికారుల మాటలకు విలువ లేదా?

అనంతపురం, కదిలించే వార్త, సెప్టెంబర్ 21 :

అనంతపురం రూరల్ మండల పరిధిలోని కక్కలపల్లి రూరల్ పంచాయతీ ప్రజలకు పారిశుధ్య సమస్యలు తీరని తలనొప్పిగా మారుతున్నాయి. ముఖ్యంగా ప్రభాకర్ చౌదరి కాలనీలో దోమల బెడద తీవ్రంగా ఉండటంతో స్థానికులు అనారోగ్య సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. కాలనీలో పారిశుధ్య నిర్వహణ, దోమల నివారణ చర్యల పై సంబంధిత అధికారులు తగిన శ్రద్ధ చూపడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

-ఇన్‌చార్జిల పర్యవేక్షణ.. సమస్యలకు పరిష్కారం ఎక్కడ?

రూరల్ మండల పరిధిలోని మూడు పంచాయతీల్లో పంచాయతీ అభివృద్ధి అధికారుల స్థానాలు ఖాళీ కావడంతో, ఇన్‌చార్జి అధికారులకు పర్యవేక్షణ బాధ్యతలు అప్పగించినట్లు సమాచారం. అయితే పంచాయతీల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించడంలో పర్యవేక్షణ వ్యవస్థ ఎంతమేరకు పనిచేస్తుందనే ప్రశ్నలు ప్రజల నుంచి వ్యక్తమవుతున్నాయి. ప్రజల సమస్యలకు తక్షణ పరిష్కారం చూపాల్సిన అధికార యంత్రాంగం తగిన చొరవ తీసుకోకపోతే పరిస్థితి మరింత దిగజారే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. "ఇస్తున్నావా.. చేస్తున్నావా?" అనే స్థాయిలో అధికారుల పర్యవేక్షణ పై ప్రజల్లో అసంతృప్తి వ్యక్తమవుతోందని విమర్శలు వినిపిస్తున్నాయి.

-శానిటేషన్ వర్కర్ల మధ్య వర్గపోరు.. అధికారులంటే లెక్కలేకపాయె.?

కక్కలపల్లి రూరల్ పంచాయతీ పరిధిలో పారిశుధ్య సమస్యలతో పాటు శానిటేషన్ వర్కర్ల మధ్య వర్గపోరు కూడా ఇబ్బందికరంగా మారినట్లు ఆరోపణలు ఉన్నాయి. కొందరు పారిశుధ్య సిబ్బంది పంచాయతీ అధికారుల ఆదేశాలను పట్టించుకోవడం లేదనే ఫిర్యాదులు ఉన్నట్లు తెలుస్తోంది. అధికారులపైనే దుర్భాషలు లెక్కలేనితనం చూపుతున్న ఘటనలు నెలకొన్నాయి. సిబ్బంది మధ్య సమన్వయం లేకపోవడం, విధుల నిర్వహణలో నిర్లక్ష్యం చోటుచేసుకోవడం వంటి అంశాల పై అధికారులు దృష్టి సారించాల్సిన అవసరం ఉంది.

-రూరల్ మండల ఎంపీడీవో జోక్యం చేసుకోవాలని ప్రజల డిమాండ్.

కక్కలపల్లి రూరల్ పంచాయతీతో పాటు రూరల్ మండలంలోని ఇతర పంచాయతీల్లోనూ పారిశుధ్య నిర్వహణను పటిష్టం చేయాలని ప్రజలు కోరుతున్నారు. ప్రభాకర్ చౌదరి కాలనీలో దోమల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టి, డ్రైనేజీలు, పరిసరాలను శుభ్రం చేయించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. లేకపోతే వీటిపై జిల్లా




కలెక్టర్కు ప్రజల ఫిర్యాదు చేస్తామని తెలుపుతున్నారు. నగరపాలక సంస్థ ఆదాయ వనరులను బలోపేతం చేయడంలో రెవెన్యూ వసూళ్లు కీలకమైనవని, నగర అభివృద్ధి కార్యక్రమాలకు అవసరమైన ఆదాయం సమకూరాలంటే అధికారులు, సిబ్బంది అంకితభావంతో పనిచేసి పన్నుల వసూళ్లను పెంచాలని కమిషనర్ సూచించారు. విధుల నిర్వహణలో అలసత్వం వహించినా, క్షేత్రస్థాయిలో పన్ను విధింపులో లోపాలు ఉన్నట్లు గుర్తించినా సంబంధిత సిబ్బందిపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని కమిషనర్ స్పష్టం చేశారు

ఈ సమీక్షా సమావేశంలో రెవెన్యూ ఆఫీసర్ సుజాత , రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు చంద్ర, కుల్లాయప్ప, రఘునాథరెడ్డి, పెద్దక్క, సీనియర్ అసిస్టెంట్ సునీల్ మరియు ఖాజా భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగాలు తెచ్చుకోవడం కాదు.. ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి వెళ్లండి





-ఐటిఐ విద్యార్థులకు సూచించిన ఎమ్మెల్యే దగ్గుపాటి

-ప్రధానమంత్రి నేషనల్ అప్రెంటిస్‌షిప్ ను సద్వినియోగం చేసుకోవాలన్న ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

అనంతపురం, కదిలించే వార్త, సెప్టెంబర్ 21 :

విద్యార్థులు ఉద్యోగాలు తెచ్చుకోవడమే లక్ష్యంగా పెట్టుకోవద్దని పదిమందికి ఉద్యోగాలు ఇవ్వడమే లక్ష్యంగా ముందుకు సాగాలని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సూచించారు. నైపుణ్య శిక్షణ పొందిన యువతకు పరిశ్రమల్లో ప్రాక్టికల్ శిక్షణతో పాటు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు అప్రెంటిస్‌షిప్ దోహదపడుతుందని ఆయన అన్నారు. అనంతపురం ప్రభుత్వ బాలుర ఐటీఐలో సోమవారం ప్రధానమంత్రి నేషనల్ అప్రెంటిస్‌షిప్ మేళా (PMNAM) నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ హాజరై విద్యార్థులు, యువతను ఉద్దేశించి మాట్లాడారు. విద్యార్థులు కష్టపడి చదువుకోవడంతో పాటు తమలోని నైపుణ్యాలను అభివృద్ధి చేసుకుని జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సూచించారు. ఐటీఐలో అందిస్తున్న సాంకేతిక శిక్షణను సద్వినియోగం చేసుకుని మంచి ఉద్యోగాలు సాధించాలని, భవిష్యత్తులో ఉన్నత అవకాశాలను అందిపుచ్చుకోవాలని ఆకాంక్షించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు యువత నైపుణ్యాభివృద్ధి, శిక్షణ, ఉపాధి అవకాశాల కోసం అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్నాయని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. యువత ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకుని తమ భవిష్యత్తుకు బలమైన పునాది వేసుకోవాలని సూచించారు. ప్రభుత్వం కల్పిస్తున్న శిక్షణ, అప్రెంటిస్‌షిప్, ఉపాధి అవకాశాలను ప్రతి ఒక్కరూ ఉపయోగించుకోవాలని పేర్కొన్నారు. పరిశ్రమల్లో ప్రాక్టికల్ శిక్షణ పొందడం ద్వారా విద్యార్థులు వాస్తవ పని విధానాలను తెలుసుకుని, తమ నైపుణ్యాలను మరింత మెరుగుపరుచుకునే అవకాశం ఉంటుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఎపీసీఆర్‌వీ ద్వారా పరిశ్రమలు, అర్హత కలిగిన యువతను ఒకే వేదికపైకి తీసుకొచ్చి అప్రెంటిస్‌షిప్ అవకాశాలను



అందుబాటులోకి తీసుకురావడమే లక్ష్యమని ఎమ్మెల్యే దగ్గుపాటి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐటీఐ అధికారులు, సిబ్బంది, పరిశ్రమల ప్రతినిధులు, విద్యార్థులు, అభ్యర్థులు పాల్గొన్నారు.

# ఇది వెనుకబడిన ప్రాంతం కాదు... రైజింగ్ రాయలసీమ... ఎమ్మెల్యే దగ్గుపాటి







-అర్బన్ కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే
-మొత్తం 39మందికి రూ.27.75 లక్షల చెక్కులు అందజేత
-అప్పుడు ఉపాధ్యాయులను అవమానించి ఇప్పుడు నిందిస్తున్నారన్న దగ్గుపాటి

అనంతపురం, కదిలించే వార్త, సెప్టెంబర్ 21 :

రాయలసీమ అంటే వెనుకబడిన ప్రాంతం కాదని.. ఇది రైజింగ్ రాయలసీమ అని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. అర్బన్ టీడీపీ కార్యాలయంలో ఆయన సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. 36వ విడతలో భాగంగా మొత్తం 39 మందికి రూ.27.75 లక్షల చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, లబ్ధిదారులు, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. చెక్కులు అందుకున్న లబ్ధిదారులు ఎమ్మెల్యే దగ్గుపాటితో పాటు ముఖ్యమంత్రి చంద్రబాబుకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ ఈ రెండేళ్ల కాలంలోనే మొత్తం 752 మందికి 7కోట్ల 40 లక్షల రూపాయల మేర సీఎంఆర్ఎఫ్ కింద సాయం చేసినట్లు చెప్పారు. గత ఐదేళ్లలో వైసిపి ప్రభుత్వం కేవలం 85లక్షల రూపాయలు మాత్రమే సీఎంఆర్ఎఫ్ కింద సాయం చేసిందన్నారు. అంతే కాకుండా రాష్ట్రంలో వ్యవస్థలన్నింటినీ నాశనం చేసి ప్రజలను ఇబ్బంది పెట్టారన్నారు. ప్రజలు చాలా తెలివైన వారిని అందుకే వారిని 11 స్థానాలకు పరిమితం చేశారన్నారు. మరోసారి వైసీపీ అధికారంలోకి వచ్చి ఉండి ఉంటే ప్రజల భూములన్నీ కాజేసేవారని ఎమ్మెల్యే దగ్గుపాటి విమర్శలు చేశారు. 10లక్షల కోట్ల రూపాయలు అప్పులు ఉన్నప్పటికీ.. ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చుకుంటూ ముందుకు సాగుతున్నారన్నారు. ఇందులో ప్రధానంగా విద్యా వ్యవస్థలో అనేక మార్పులు తెచ్చిన ఘనత మంత్రి నారా లోకేష్ కే దక్కుతుందని అన్నారు. అంతేకాకుండా మెగా డీఎస్సీ ద్వారా 16,347 ఉపాధ్యాయ పోస్టులను ఎలాంటి వివాదాలకు తావు లేకుండా భర్తీ చేశారన్నారు. అయితే వైసిపి నాయకులు దీనిపై ఇప్పుడు లేనిపోని రాద్ధాంతం చేస్తున్నారన్నారు. అధికారంలో ఉండగా ఉపాధ్యాయులను అవమానించారన్నారు. ఇప్పుడు ఉద్యోగాలు సాధించిన ఉపాధ్యాయులను సైతం నిందిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత వైసీపీ ప్రభుత్వంలో రాయలసీమకు చేసిందేమీ లేదన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు రాయలసీమలో ప్రాజెక్టులన్నీ పూర్తి చేస్తున్నారన్నారు. హంద్రీనీవా కాలువను 3500కోట్లతో వెడల్పు చేసి ఇటు తమిళనాడు బార్డర్ కుప్పం, అటు కర్ణాటక బార్డర్ మడకశిర వరకు తీసుకెళు న్నారన్నారు. అలాగే రాయలసీమకు 4 లక్షల కోట్ల రూపాయలు పెట్టుబడులు తీసుకొచ్చారన్నారు. అనంతపురం నియోజకవర్గంలో కూడా రెండేళ్లలో పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు చేసినట్లు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పేర్కొన్నారు.

# సర్వజనాస్పత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే దగ్గుపాటి




-అన్ని వార్డులు, ఓపి విభాగాలను క్షుణ్ణంగా పరిశీలించిన ఎమ్మెల్యే
-ఓపి సేవల్లో హెచ్ఓడిలు లేకపోవడంపై ఎమ్మెల్యే దగ్గుపాటి అసంతృప్తి
-ఇదే అంశంపై సూపరింటెండెంట్ ను వివరణ కోరిన ఎమ్మెల్యే దగ్గుపాటి
-వైద్యులు వైద్య సిబ్బంది కొరత లేకుండా చూస్తామన్న ఎమ్మెల్యే దగ్గుపాటి




అనంతపురం, కదిలించే వార్త, సెప్టెంబర్ 21 :

అనంతపురం జిల్లా కేంద్రంలోని సర్వజనాస్పత్రిని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇవాళ ఉదయమే ఆసుపత్రికి వెళ్లి అన్ని విభాగాల వార్డులను సందర్శించారు. అక్కడ రోగులతో మాట్లాడి వైద్య సేవలు గురించి ఆరా తీశారు. అలాగే అన్ని ఓపి విభాగాలను కూడా ఆయన పరిశీలించారు. అక్కడ క్యూలైన్లలో ఉన్న ప్రజలతో మాట్లాడారు. అయితే ఓపి సేవలో హెచ్వోడీలు లేకపోవడంపై ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అసంతృప్తి వ్యక్తం చేశారు. దీనిపై సూపరింటెండెంట్ ను వివరణ కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ ఆసుపత్రిలో మొత్తం 560 పడకల మాత్రమే ఉన్నాయని.. కానీ ఇక్కడ ఇన్ పేషెంట్లు 1200 మందికి పైగా ఉన్నారన్నారు. ప్రతిరోజు 2000 నుంచి 2300 వరకు ఔట్ పేషెంట్లు ఇక్కడ వైద్య సేవలు పొందుతున్నారన్నారు. సోమవారం రోజు 3వేల మంది వరకు కూడా ఇక్కడికి వస్తున్నారన్నారు. జిల్లా నుంచే కాకుండా పక్క రాష్ట్రాల నుంచి కూడా వైద్య సేవలు కోసం వస్తున్నారన్నారు. దీనివలన ప్రస్తుతం ఉన్న సిబ్బంది అలాగే సౌకర్యాలు సరిపోవడం లేదని ఇదే అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లామన్నారు. వైద్యులు, వైద్య సిబ్బందితోపాటు ఇతర సౌకర్యాలు కల్పించాలని కోరినట్లు చెప్పారు. గత ఐదేళ్లలో ప్రభుత్వ ఆసుపత్రిని పట్టించుకున్న దాఖలాలు లేవని తాము అధికారంలోకి వచ్చాక ప్రభుత్వ నిధులతో పాటు సిఎస్ఆర్ ఫండ్స్ తో ఇక్కడ మదర్ మిల్క్ బ్యాంక్ వంటివి ఏర్పాటు చేశామన్నారు. గతంలో మదర్ మిల్క్ బ్యాంక్ తిరుపతి, కాకినాడలో మాత్రమే ఉండేదని.. కానీ ఇప్పుడు అనంతపురంలో ఏర్పాటు చేసిన మదర్ మిల్క్ బ్యాంక్ రాష్ట్రంలోని అగ్రగామిగా ఉందన్నారు. జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో పారిశుద్ధ్యంపై కూడా తరచూ ఫిర్యాదులు వస్తున్నాయని... అయితే ఇక్కడ సిబ్బంది కొరత వలన ఇలాంటి సమస్య ఉందని..దీనిని త్వరలోనే పరిష్కరిస్తామని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వాసుపత్రి సూపర్డెంట్ మల్లీశ్వరి, టిడిపి నగర అధ్యక్షుడు సుధాకర్ యాదవ్, ప్రధాన కార్యదర్శి ఫిరోజ్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు

# గుంతకల్లు నియోజకవర్గంలో అన్ని స్థానాలు గెలవడమే లక్ష్యం




-స్థానిక సంస్థల ఎన్నికలకు టీడీపీ శ్రేణులు సమాయత్తం కావాలి.. టిడిపి జిల్లా అధ్యక్షుడు, ఆర్టీసీ జోనల్ చైర్మన్ పూల నాగరాజు
-నాయకులు, కార్యకర్తలకు దిశా నిర్దేశం చేసిన అధ్యక్షుడు పూల నాగరాజు, ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, మాజీ మంత్రి ఏరాసు ప్రతాప్ రెడ్డి



గుంతకల్లు నియోజకవర్గం, కదిలించే వార్త, సెప్టెంబర్ 21 :

రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గుంతకల్లు నియోజకవర్గ పరిధిలోని అన్ని స్థానాల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థులను గెలిపించడమే లక్ష్యంగా పార్టీ శ్రేణులు సమష్టిగా పనిచేయాలని అనంతపురం జిల్లా టీడీపీ అధ్యక్షుడు, ఆర్టీసీ జోనల్ చైర్మన్ పూల ంనాగరాజు, గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, స్థానిక సంస్థల ఎన్నికల పరిశీలకుడు, మాజీ మంత్రి ఏరాసు ప్రతాప్ రెడ్డి పిలుపునిచ్చారు. గుంతకల్లు పట్టణంలో తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలతో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని ఇప్పటి నుంచే క్షేత్రస్థాయిలో సమన్వయంతో పనిచేయాలని పార్టీ శ్రేణులకు సూచించారు. ఈ సందర్భంగా పూల నాగరాజు మాట్లాడుతూ గ్రామస్థాయి నుంచి పార్టీని మరింత బలోపేతం చేయడంతో పాటు నాయకులు, కార్యకర్తలు ప్రజలతో నిరంతరం మమేకమై పనిచేయాలని తెలిపారు. ఎన్నికల సమయంలో సమష్టి కృషి, సమన్వయం కీలకమని పేర్కొన్నారు. పార్టీ అభ్యర్థుల విజయానికి ప్రతి కార్యకర్త బాధ్యతగా పనిచేయాలని పిలుపునిచ్చారు. గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ శ్రేణులు ఐక్యంగా పనిచేసి విజయాన్ని సాధించే దిశగా ముందుకు సాగాలని అన్నారు. క్షేత్రస్థాయిలో పార్టీ కార్యక్రమాలను విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికల పరిశీలకుడు ఏరాసు ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల సన్నద్ధతలో భాగంగా నాయకులు, కార్యకర్తలు పరస్పర సమన్వయంతో పనిచేయాలని సూచించారు. స్థానిక పరిస్థితులను ఎప్పటికప్పుడు అంచనా వేసుకుంటూ ఎన్నికల వ్యూహాలను అమలు చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరి, టీడీపీ యువ నాయకులు గుమ్మనూరు ఈశ్వర్, టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు కృష్ణకుమార్, మాజీ గ్రంథాలయ చైర్మన్ జిరాయితీ గౌస్ మొద్దిన్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శక్తి యాప్‌తో మహిళలు, చిన్నారుల భద్రతకు కొండంత అభయం

-మొబైళ్ల ఫోన్లలో యాప్‌లు డౌన్‌లోడ్ చేయిస్తున్న పోలీసులు, శక్తి టీమ్‌లు




అనంతపురం, క్రైమ్, కదిలించే వార్త, సెప్టెంబర్ 21 :

మహిళలు, బాలికల రక్షణే ధ్యేయంగా జిల్లా వ్యాప్తంగా 'శక్తి' యాప్‌పై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అత్యవసర వేళల్లో పోలీసుల సహాయాన్ని తక్షణమే పొందేందుకు ఈ యాప్ ఎంతగానో దోహదపడుతుండటంతో, స్వయంగా మహిళా పోలీసులు, శక్తి టీమ్ సిబ్బంది క్షేత్రస్థాయికి వెళ్లి మహిళలతో మాట్లాడి వారి ఫోన్లలో యాప్‌ను డౌన్‌లోడ్ చేయిస్తున్నారు. జిల్లా ఎస్పీ శ్రీ వి. జగదీష్t, IPS ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా పోలీసులు ప్రధాన ప్రాంతాలు, పాఠశాలలు/కళాశాలల వద్ద అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి అవగాహన చేపట్టారు. ఆయా పోలీసులు మాట్లాడుతూ.. "మహిళలకు శక్తి యాప్ ఒక కవచం లాంటిది. వేధింపులు లేదా ప్రమాదకర పరిస్థితులు ఎదురైనప్పుడు యాప్ ద్వారా పోలీసులను సులభంగా సంప్రదించవచ్చు" అని వివరించారు. అనంతరం అక్కడ ఉన్న మహిళలు, యువతుల ఫోన్లలో యాప్ ఇన్స్టాల్ చేయించి, సమాచారం ఎలా పంపాలో ప్రత్యక్షంగా చూపించారు.

-అపరిచిత వ్యక్తులతో జాగ్రత్త

సోషల్ మీడియా వినియోగంలో పాటించాల్సిన మెలకువలతో పాటు అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. ఏదైనా అనుమానాస్పద ఘటనలు జరిగిన వెంటనే పోలీసుల దృష్టికి తీసుకురావాలని కోరారు. ప్రతి మహిళ తన భద్రత కోసం శక్తి యాప్‌ను తప్పనిసరిగా వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు మహిళా పోలీసులు, శక్తి టీం సిబ్బంది, మహిళలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నేరస్థలంలోనే శాస్త్రీయ ఆధారాల సేకరణకు.. అనంతపురం పోలీసులకు లినూతన మొబైల్ ఫోరెన్సిక్ యూనిట్ వాహనం

అనంతపురం, క్రైమ్, కదిలించే వార్త, సెప్టెంబర్ 21 :



అనంతపురం జిల్లాకు కేటాయించిన నూతన మొబైల్ ఫోరెన్సిక్ యూనిట్ (MFU) వాహనాన్ని జిల్లా ఎస్పీ పి. జగదీష్, IPS ఈరోజు డీపీఓ ఆవరణలో పరిశీలించారు. ఈ సందర్భంగా వాహనంలో అందుబాటులో ఉన్న ఫోరెన్సిక్ పరికరాలు, వాటి వినియోగం, నేరస్థలాల్లో చేపట్టాల్సిన శాస్త్రీయ ఆధారాల సేకరణ విధానాలపై పోలీసు అధికారులతో చర్చించారు.

-నేరస్థలానికే వెళ్లి ఆధారాల సేకరణలి

నేరం జరిగిన ప్రదేశానికి మొబైల్ ఫోరెన్సిక్ యూనిట్‌ను తరలించి, అక్కడే ఆధారాలను గుర్తించడం, ఫొటోగ్రఫీ, వీడియో డాక్యుమెంటేషన్, శాస్త్రీయ పద్ధతుల్లో ఆధారాల సేకరణ చేపట్టేందుకు ఈ వాహనం ఉపయోగపడుతుంది. హత్యలు, అనుమానాస్పద మరణాలు, దోపిడీలు, దొంగతనాలు తదితర తీవ్రమైన నేరాల్లో లభించే వేలిముద్రలు, రక్తపు మరకలు, జీవ సంబంధిత ఆధారాలు, వెంట్రుకలు, ఫైబర్లు, ఇతర భౌతిక ఆధారాలను శాస్త్రీయ పద్ధతిలో సేకరించేందుకు ఇది దోహదపడుతుంది.

-ఆధారాల భద్రతకు ప్రాధాన్యత

సేకరించిన ప్రతి ఆధారాన్ని సరైన పద్ధతిలో ప్యాకింగ్, లేబులింగ్, సీలింగ్, భద్రపరచడం వంటి ప్రక్రియలను నిబంధనల ప్రకారం నిర్వహించాలని ఎస్పీ సూచించారు. ఆధారాలు సేకరించినప్పటి నుంచి ఫోరెన్సిక్ ల్యాబ్‌కు చేరే వరకు వాటి చైన్ ఆఫ్ కస్టడీలో ఎలాంటి లోపాలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.

-శాస్త్రీయ ఆధారాలతో నేర పరిశోధనలి

నేర పరిశోధనలో శాస్త్రీయ ఆధారాలకు అత్యంత ప్రాధాన్యత ఉందని ఎస్పీ పేర్కొన్నారు. ఆధారాలను శాస్త్రీయంగా సేకరించి, భద్రపరిచి, ఫోరెన్సిక్ విశ్లేషణకు పంపించడం ద్వారా నేర పరిశోధనను మరింత పటిష్ఠం చేయవచ్చని తెలిపారు.నేరస్థలంలో లభించే ప్రతి ఆధారాన్ని కీలకంగా పరిగణించి, నిర్దేశిత ఫోరెన్సిక్ విధివిధానాలను తప్పనిసరిగా పాటించాలని సంబంధిత పోలీసు అధికారులకు జిల్లా ఎస్పీ సూచించారు. జిల్లా ఎస్పీ తో పాటు డీఎస్పీలు ఎం.చంద్రశేఖర్ , శివప్రసాద్ ... సి.ఐ లు క్రాంతికుమార్, ధరణీకిశోర్, వలీ బాషా, శివశంకర్ నాయక్ , ఆర్ ఐ లు పవన్ కుమార్ , మధు మరియు క్లూస్ టీం అధికారులు, సిబ్బంది ఉన్నారు.

## ప్రజాసమస్యల పరిష్కారానికే ప్రథమ ప్రాధాన్యం

-జిల్లా ఎస్పీ పి.జగదీష్ IPS
-జిల్లా పోలీస్ పిజిఆర్ఎస్'లో 129 అర్జీల స్వీకరణ
-బాధితులకు చట్టపరిధిలో త్వరితగతిన న్యాయం చేయాలని అధికారులకు ఆదేశం




అనంతపురం, క్రైమ్, కదిలించే వార్త, సెప్టెంబర్ 21 :

ప్రజాసమస్యల పరిష్కారానికే పోలీసు యంత్రాంగం తొలిప్రాధాన్యం ఇస్తుందని జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్ IPS పేర్కొన్నారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన 'పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రెస్సల్ సిస్టం' (PGRS) కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన బాధితులతో నేరుగా మాట్లాడి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మొత్తం 129 అర్జీలు నమోదయ్యాయి. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ... పిజిఆర్ఎస్ ద్వారా వచ్చిన ప్రతి ఫిర్యాదునూ చట్టపరిధిలో సమగ్రంగా విచారించాలని సంబంధిత పోలీసు అధికారులను ఆదేశించారు. క్షేత్రస్థాయిలో బాధితులకు వేగంగా, పారదర్శకంగా న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. కుటుంబ తగాదాలు, తదితర పిటీషన్లకు సంబంధించిన అర్జీలపై వెంటనే స్పందించి నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తో పాటు అనంతపురం అర్బన్ డీఎస్పీ ఎం.చంద్రశేఖర్ పిటీషన్లు స్వీకరించారు. ఇస్కాన్ సంస్థ ద్వారా పిజిఆర్ఎస్ కు విచ్చేసిన పిటీషనర్లు, వారి సహాయకులకు ఉచితంగా భోజనం అందించారు.

## జిల్లా వ్యాప్తంగా శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ, ప్రజల భద్రతే ధ్యేయంగా "ఆపరేషన్ నైట్ సేఫ్టీ" నిర్వహణ.

-జిల్లా ఎస్పీ పి. జగదీష్, ఆదేశాల మేరకు జిల్లావ్యాప్తంగా రాత్రివేళ ఏకకాలంలో తనిఖీలు.




అనంతపురం, క్రైమ్, కదిలించే వార్త, సెప్టెంబర్ 21 :

ప్రధాన జంక్షన్లు, అంతర్రాష్ట్ర, అంతర్జిల్లా సరిహద్దులు, సమస్యాత్మక ప్రాంతాలలో వాహనాల క్షుణ్ణంగా తనిఖీ. రాత్రి వేళల్లో అకారణంగా తిరుగుతున్న అనుమానితులను, పాత నేరస్తులను (Old Offenders) అదుపులోకి తీసుకుని విచారణ. రోడ్డు ప్రమాదాలను అరికట్టడానికి డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టి, మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న వారిపై కేసులు నమోదు. బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు, నిర్మానుష్య ప్రాంతాల గుండా ప్రయాణించే వారికి రక్షణ కల్పిస్తూ పోలీసుల పటిష్ట భద్రత. రాత్రి వేళల్లో అకారణంగా తిరుగుతూ శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే చట్టపరమైన కఠిన చర్యలు ఉంటాయని ఎస్పీ హెచ్చరిక. ఏదైనా అనుమానాస్పద సమాచారం ఉంటే వెంటనే 'డయల్ 100'/112 లేదా స్థానిక పోలీస్ స్టేషన్‌కు తెలియజేయాలని ప్రజలకు విజ్ఞప్తి.

## శ్రీ పద్మావతి చిన్నపిల్లల హాస్పిటల్ గుండె మార్పడే



తిరుపతి కదిలించే వార్త సెప్టెంబర్ 21

తిరుపతిలో శ్రీ పద్మావతి చిన్నపిల్లల హృదయ చికిత్సా కేంద్రంలో 27వ గుండె మార్పిడి విజయవంతం 14 ఏళ్ల బాలికకు కొత్త జీవితం.. అవయవదానంతో మరో కుటుంబంలో ఆశాకిరణం గుంటూరు నుంచి తిరుపతికి రోడ్డుమార్గంలో గుండె తరలింపు.. నాలుగు గంటల్లో సకాలంలో మార్పిడి

## పుట్టపర్తి మున్సిపాలిటీకి 20 కోట్ల మంజూరు

**- రేపు వర్చువల్‌గా శంకుస్థాపన చేయనున్న సీఎం చంద్రబాబు నాయుడు**



పుట్టపర్తి మున్సిపల్ కమీషనర్ జి. శ్రీనివాసులు

పుట్టపర్తి, కలెక్టరేట్, కదిలించే వార్త, సెప్టెంబర్ 21:

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్రంలోని మున్సిపాలిటీలు, నగరపాలక సంస్థలలో రోడ్లు, డ్రైనేజీ, సెంట్రల్ మీడియాన్, వీధి దీపాలు, పార్కులు తదితర మౌలిక వసతుల కల్పనకు Hybrid Annuity Model (HAM) ద్వారా చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా పుట్టపర్తి పురపాలక సంఘానికి ?20 కోట్ల పరిపాలనా అనుమతులు (G.O.Rt No. 1067, MA & UD) మంజూరయ్యాయి. ఈ అభివృద్ధి పనులకు సంబంధించి ఈనెల 22.09.2026 (మంగళవారం) ఉదయం 10:00 గంటలకు గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు కుప్పం నియోజకవర్గం నుంచి వర్చువల్ (Virtual Live Telecast) ద్వారా శంకుస్థాపన చేయనున్నారు. ఈ ప్రత్యక్ష ప్రసార కార్యక్రమాన్ని పుట్టపర్తిలోని సాయి ఆరామం ఫంక్షన్ హాల్ నందు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్, మాజీ మంత్రి పల్లె రఘునాథ రెడ్డి మరియు ఇతర జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొననున్నారు. కావున పుట్టపర్తి ప్రజాప్రతినిధులు, ప్రజలు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పుట్టపర్తి మున్సిపల్ కమిషనర్ జి. శ్రీనివాసులు కోరారు.

## వివిధ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై అధికారులతో సమగ్ర వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన జిల్లా కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్





పుట్టపర్తి, కలెక్టరేట్, కదిలించే వార్త,సెప్టెంబర్,21:

సోమవారం సాయంత్రం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి జిల్లా కలెక్టర్ అధ్యక్షతన వివిధ కీలక అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలుపై అధికారులతో సుదీర్ఘ సమీక్షా సమావేశం నిర్వహించడమైనది. ఈ సమావేశంలో కలెక్టరేట్ ఎజ హాలు నుండి జిల్లా స్థాయి అధికారులు భౌతికంగా హాజరుకాగా, క్షేత్రస్థాయి నుండి వివిధ శాఖల అధికారులు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు.

**-తాగునీటి సరఫరా మరియు నిర్వహణ:**

జిల్లాలోని గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల్లో తాగునీటి సరఫరాపై నిరంతర పర్యవేక్షణ ఉండాలని, ఎక్కడా నీటి ఎద్దడి కలగకుండా తగిన ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

**- 8వ కలెక్టర్ల సదస్సు నిర్ణయాల అమలు:**

ఇటీవలే జరిగిన 8వ కలెక్టర్ల సదస్సులో ప్రభుత్వం నిర్దేశించిన ప్రాధాన్యత అంశాలు మరియు కార్యాచరణ ప్రణాళికను జిల్లాలో వంద శాతం సమర్థవంతంగా అమలు చేయాలని స్పష్టం చేశారు.

**-స్వచ్ఛతా హి సేవా - 2026 / SASA:**

'స్వచ్ఛతా హి సేవా-2026' కార్యక్రమంలో భాగంగా పరిసరాల పరిశుభ్రత, పారిశుధ్య నిర్వహణపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని మరియు అన్ని గ్రామాల్లో శ్రమదానం, పరిశుభ్రత కార్యక్రమాలను వేగవంతం చేయాలని దిశానిర్దేశం చేశారు.

**-ప్రతికూల వార్తలపై త్వరిత స్పందన:**

వివిధ పత్రికలు, దృశ్య మాధ్యమాలు మరియు సోషల్ మీడియాలో వచ్చే ప్రతికూల వార్తలపై అధికారులు తక్షణమే స్పందించాలని ఆదేశించారు. క్షేత్రస్థాయి వాస్తవాలను పరిశీలించి సమగ్ర నివేదికను రూపొందించడమే కాకుండా, తగిన పరిష్కార చర్యలు వేగంగా చేపట్టాలని పేర్కొన్నారు.

**- స్థానిక సంస్థల సాధారణ ఎన్నికల సన్నాహాలు:**

గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల స్థానిక సంస్థల 2వ సాధారణ ఎన్నికలకు సంబంధించి అవసరమైన అన్ని రకాల ముందస్తు ఏర్పాట్లు, ఓటర్ల జాబితాలు మరియు పోలింగ్ కేంద్రాల ప్రక్రియను సిద్ధం చేయాలని సమీక్షించారు.

**- పీఎమ్ సూర్య ఘర్ పథకం:**

గృహ వినియోగదారులకు ఉచిత సౌర విద్యుత్ అందించే 'పీఎమ్ సూర్య ఘర్' పథకం ప్రగతిని సమీక్షించారు. లబ్ధిదారులను ప్రోత్సహించి నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు.

**- పేదల గృహ నిర్మాణం:**

జిల్లాలో నిర్మిస్తున్న పేదల ఇళ్ల నిర్మాణ పనులను ముమ్మరం చేయాలని, పురోగతిలో ఉన్న గృహాలను త్వరగా పూర్తి చేసి లబ్ధిదారులకు అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు.

**- నైపుణ్యం పోర్టల్ నమోదులు:**

జిల్లాలోని నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగుపరిచేందుకు 'నైపుణ్యం పోర్టల్'లో అర్హులైన అభ్యర్థుల నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓలూ,మున్సిపల్ కమిషనర్లు,జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## శ్రీ సత్యసాయి జిల్లాలో అంగన్‌వాడీ ఉత్సవాల ప్రచార పోస్టర్ల ఆవిష్కరణ

**-జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్**




పుట్టపర్తి, కలెక్టరేట్, కదిలించే వార్త,సెప్టెంబర్, 21:

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 'సేవా సంకల్ప్ అభియాన్' కార్యక్రమంలో భాగంగా శ్రీ సత్యసాయి జిల్లా వ్యాప్తంగా ఈ నెల 25వ తేదీ నుండి అక్టోబర్ 7వ తేదీ వరకు 'అంగన్‌వాడీ ఉత్సవాలు' ఘనంగా నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ ఉత్సవాలకు సంబంధించిన ముందస్తు ప్రచార పోస్టర్లను సోమవారం రెవెన్యూ భవన్, పీజీఆర్ఎస్ హాల్‌లో జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్, జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, జిల్లా రెవెన్యూ అధికారి (DRO) కొండయ్య మరియు ఐసీడీఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ ప్రమీల లతో కలసి ఆవిష్కరించారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా గర్భిణులు, బాలింతలు, మరియు చిన్నారులకు అందుతున్న ఆరోగ్య సేవలు, పౌష్టికాహారం, ముందస్తు ప్రాథమిక విద్య ప్రాముఖ్యతపై గ్రామస్థాయిలో విస్తృత అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యం.పోషణ రహిత సమాజ స్థాపనకు పోషకాహారం ఎంత కీలకమో ప్రజలకు వివరించడం.13 రోజుల పాటు జిల్లాలోని అన్ని అంగన్‌వాడీ కేంద్రాల పరిధిలో ఆటపాటలు, ఆరోగ్య తనిఖీలు, పౌష్టికాహార ప్రదర్శనలు మరియు గర్భవతులకు సీమంతాలు వంటి పలు సాంస్కృతిక, సామాజిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలోని అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయా సిబ్బంది, ఐసీడీఎస్ అధికారులు సమన్వయంతో పనిచేసి, ఈ ఉత్సవాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ప్రజలందరూ ఈ అవగాహన సదస్సులు మరియు ఉత్సవాలలో పెద్ద సంఖ్యలో పాల్గొని సేవలను వినియోగించుకోవాలని కోరారు. ంఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ అధికారులు,జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వం దిగిరాకుంటే తీవ్ర పరిణామాలు





**-కరువు సహాయక చర్యలు చేపట్టడంలో చంద్రబాబు విఫలం**
**-మేం రెండు నెలల నుంచి హెచ్చరిస్తున్నా పట్టించుకోని ప్రభుత్వం**
**-తుంగభద్ర, శ్రీశైలం నుంచి నీళ్లు వస్తున్నా సరిగ్గా అందించలేదు**
**-హంద్రీనీవా ద్వారా వచ్చిన 10.5 టీఎంసీలు ఎక్కడికెళ్లాయి?**
**-అనంతపురం జిల్లాలో 2.50 లక్షల ఎకరాల్లో విత్తనం పడని పరిస్థితి**
**-ఈ ఖరీఫ్‌లో సాగు చేసిన పంటలూ ఎండిపోతున్నాయ్**
**-ఉద్యాన పంటలను తొలగించుకుంటున్న రైతులు**
**-అడుగంటిన భూగర్భ జలాలు.. 52 మి.మీ లోటు వర్షపాతం**
**-రెండున్నరేళ్లలో ఏకంగా 200 మందికి పైగా రైతుల ఆత్మహత్యలు**
**-ఏ ఒక్క కుటుంబానికీ పరిహారం అందించని చంద్రబాబు**
**-పరిస్థితులు ఇంత దారుణంగా ఉంటే ఎమ్మెల్యేలకు పట్టదా?**
**-ఉమ్మడి అనంతను పణంగా పెట్టి కృష్ణా డెల్టాకు నీళ్లిస్తారా?**
**-వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి మండిపాటు**
**-సీపీఐ ఆధ్వర్యంలో చేపట్టిన సామూహిక దీక్షలకు సంఘీభావం**

అనంతపురం, కదిలించే వార్త, సెప్టెంబర్ 21 :

కరువు సహాయక చర్యలు చేపట్టే విషయంలో ప్రభుత్వం నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరిస్తోందని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి అన్నారు. పరిస్థితి ఇలాగే కొనసాగితే తీవ్ర పరిణామాలు ఉంటాయని, జిల్లా రైతాంగం తరఫున పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. సోమవారం నగరంలోని టవర్‌క్లాక్ వద్ద సీపీఐ ఆధ్వర్యంలో 'కరువు దీక్ష'లు ప్రారంభం అయ్యాయి. సామూహిక దీక్షలో అనంత వెంకటరామిరెడ్డి పాల్గొని మాట్లాడారు. ఐదు దశాబ్దాలుగా చూడని కరువు పరిస్థితులు నేడు కనిపిస్తున్నాయని చెప్పారు. ఈ ఖరీఫ్ సీజన్‌లో 2.50 లక్షల ఎకరాల్లో విత్తనం పడలేదని, జిల్లాలో 52 మిల్లీమీటర్ల లోటు వర్షపాతం ఉన్నట్లు తెలిపారు. ఇప్పటికే సాగు చేసిన పంటలన్నీ ఎండిపోతున్నాయని, తాగునీటికి ఇబ్బందులు వస్తున్నాయన్నారు. పశువులకు గ్రాసం కొరతతో పాటు నీళ్లు దొరకడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి పరిస్థితులు ఉంటాయని రెండు నెలల నుంచి తాము హెచ్చరిస్తున్నా ప్రభుత్వానికి చీమకుట్టినట్లు కూడా లేకపోయిందన్నారు. ఇటీవల నిర్వహించిన కలెక్టర్ల సదస్సులో కూడా ఎల్‌నినో పరిస్థితులను ఎలా ఎదుర్కోవాలో కనీసం సమీక్ష చేయలేదని తెలిపారు. ఉమ్మడి అనంతపురం జిల్లాకు ఇటు తుంగభద్ర, అటు శ్రీశైలం ప్రాజెక్ట్ నుంచి నీళ్లు వస్తున్నా సరిగ్గా అందించలేకపోతున్నారని తెలిపారు. తుంగభద్ర నుంచి వచ్చే నీటిని తాగునీటికే పరిమితం చేశారని, ఆందోళనలు చేస్తే అరకొరగా రాయదుర్గం, ఉరవకొండ నియోజకవర్గాల్లో పంటలకు అందించారని అన్నారు. శ్రీశైలం ప్రాజెక్ట్ నుంచి హంద్రీనీవా ద్వారా వచ్చే నీటిని సౌత్ కెనాల్, నార్త్ కెనాల్, తాడిపత్రి బ్రాంచ్ కెనాళ్లకు ఇవ్వాలని కోరినా పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. ఇప్పటికే హంద్రీనీవా నుంచి 10.5 టీఎంసీలు డ్రా చేశామని అంటున్నారని, ఆ నీళ్లు ఎక్కడికి వెళ్లాయని ప్రశ్నించారు. జిల్లాలో 2.90 లక్షల ఎకరాల్లో ఉద్యాన పంటలు ఉంటే వర్షాలు లేకపోవడంతో ఎండిపోతున్నాయన్నారు. సుమారు లక్ష ఎకరాల్లో ఉన్న చీనీ పంటలు ఎండిపోతుంటే రైతులే తొలగించుకునే పరిస్థితులు కనిపిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మరోవైపు జిల్లాలో భూగర్భ జలాలు 16 మీటర్ల నుంచి 30 మీటర్ల లోతుకు పడిపోయాయని తెలిపారు. వందల అడుగుల లోతుకు బోర్లు వేస్తున్నా నీళ్లు పడని పరిస్థితులు ఉన్నాయని చెప్పారు. 2004 నుంచి ఇప్పటి వరకు రెండున్నరేళ్లలో జిల్లాలో ఏకంగా 200 మందికి పైగా రైతులు ఆత్మహత్య చేసుకుంటే ఒక్క కుటుంబానికీ పరిహారం అందించలేదని తెలిపారు. ఉమ్మడి అనంతపురం జిల్లా రైతాంగాన్ని పణంగా పెట్టి శ్రీశైలం నుంచి కరెంట్ ఉత్పత్తి పేరుతో నీళ్లను తెలంగాణ తరలిస్తుంటే ఆ నీళ్లు మళ్లీ కృష్ణా డెల్టాకే చేరుతాయని చెప్పడం దారుణమన్నారు. అటు పట్టిసీమ, ఇటు శ్రీశైలం నుంచి నీళ్లు డెల్టాకే తరలించుకుంటూ పోతే మా పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. పరిస్థితులు ఇంత దారుణంగా ఉంటే మంత్రులు, ప్రజాప్రతినిధులకు ఏమాత్రం పట్టడం లేదని విమర్శించారు. కరువు పరిస్థితులను ఎలా ఎదుర్కోవాలన్న ఆలోచన చేయడం లేదని, ఎంత సేపూ తమ ఆదాయాన్ని ఎలా రెట్టింపు చేసుకోవాలన్న ఆలోచనే ప్రజాప్రతినిధుల్లో కనిపిస్తోందని అన్నారు. కరువు సహాయక చర్యలు చేపట్టకపోతే రైతాంగం తరఫున ఉద్యమిస్తామని హెచ్చరించారు. సామూహిక దీక్షల్లో వైఎస్ఆర్‌సీపీ తరఫున మాజీ మేయర్ మహమ్మద్ వసీం, బీసీ సెల్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రమేష్ గౌడ్, వైసీపీ నగర అధ్యక్షుడు చింతా సోమశేఖరరెడ్డి, బూత్ కమిటీ జిల్లా అధ్యక్షుడు ఎద్దుల అమర్నాథ్‌రెడ్డి పాల్గొన్నారు.

# పెనుకొండ సమగ్ర అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం: మంత్రి సవిత







**-వ్యాపారస్తుల సూచనలతో పెనుకొండ పట్టణాన్ని మరింత అభివృద్ధి చేస్తాం**
**-వ్యాపారస్తులతో ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి సవిత**

పెనుకొండ, కదిలించే వార్త, సెప్టెంబర్ 21 :

పెనుకొండ పురపాలక సంఘం పరిధిలో పట్టణ అభివృద్ధి, వ్యాపారస్తుల సంక్షేమానికి సంబంధించి వ్యాపారస్తులతో రాష్ట్ర బీసీ సంక్షేమం, చేనేత జౌళి శాఖల మంత్రి సవిత ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యాపారస్తులతో ముఖాముఖిగా మాట్లాడి పట్టణంలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులు, మౌలిక వసతులు, వ్యాపార రంగానికి సంబంధించిన సమస్యలు, సంక్షేమ అంశాలపై వారి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు.వ్యాపారస్తులు పలు సమస్యలు, సూచనలను మంత్రి సవిత దృష్టికి తీసుకురాగా, ఆమె వాటిని శ్రద్ధగా విని సంబంధిత అధికారులతో చర్చించి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. పట్టణ అభివృద్ధికి సంబంధించి వ్యాపారస్తులు చేసిన సూచనలను పరిగణనలోకి తీసుకుని ప్రాధాన్యతా క్రమంలో పనులు చేపడతామని హామీ ఇచ్చారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన 26 నెలల కాలంలో పెనుకొండ పట్టణంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలపై వ్యాపారస్తులు సంతోషం వ్యక్తం చేశారు. రానున్న రోజుల్లో పట్టణాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం చేపట్టే కార్యక్రమాలకు తమ వంతు సహకారం అందిస్తామని తెలిపారు. పెనుకొండ పట్టణ అభివృద్ధిలో వ్యాపారస్తులు, ప్రజల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని మంత్రి సవిత పేర్కొన్నారు. ప్రజల అవసరాలు, స్థానిక సమస్యలను తెలుసుకుని వాటికి అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తామని తెలిపారు. పట్టణ సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పురపాలక అధికారులు, కూటమి నాయకులు, వ్యాపారస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# డయల్ యువర్ కలెక్టర్' ద్వారా వచ్చిన తాగునీటి ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలి

**-అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ ఏ.శ్యామ్ ప్రసాద్**

పుట్టపర్తి, కలెక్టరేట్, కదిలించే వార్త, సెప్టెంబర్ 21:





శ్రీ సత్యసాయి జిల్లా వ్యాప్తంగా ప్రజలు ఎదుర్కొంటున్న తాగునీటి సమస్యలను త్వరితగతిన పరిష్కరించడమే లక్ష్యంగా సోమవారం ఉదయం 10.00 గంటల నుంచి 10.30 గంటల వరకు కలెక్టర్ ఛాంబర్ నందు"డయల్ యువర్ కలెక్టర్" కార్యక్రమాన్ని నిర్వహించినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలోని వివిధ మండలాల నుండి తాగునీటి సరఫరా మరియు పైప్‌లైన్ లీకేజీలకు సంబంధించి మొత్తం 22 పిటిషన్లు ఫిర్యాదులు నమోదయ్యానని పేర్కొన్నారు.ప్రజల నుంచి వచ్చిన ప్రతీ ఫిర్యాదుపై ఆర్‌డబ్ల్యూఎస్ మరియు పంచాయతీరాజ్ అధికారులు క్షేత్రస్థాయిలో వెంటనే పరిశీలించి, అత్యంత త్వరితగతిన సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. పరిష్కరించిన ప్రతి సమస్యకు సంబంధించి అధికారులు తంబలపల్లె, కదిరి, కొత్తచెరువు, హిందూపురం తదితర ప్రాంతాల నుండి వచ్చిన అర్జీలపై తీసుకున్న చర్యల నివేదికలను తక్షణమే సమర్పించాలని స్పష్టం చేశారు. "డయల్ యువర్ కలెక్టర్" కార్యక్రమంలో తమ సమస్యలను తెలియజేయలేకపోయిన ప్రజలు, తాగునీటి సమస్యల పరిష్కారం కోసం కలెక్టరేట్ కమాండ్ కంట్రోల్ రూమ్ హెల్ప్‌లైన్ నెంబర్ 08555-289039 ని సంప్రదించాలని జిల్లా యంత్రాంగం సూచించింది. పజలకు తాగునీటి ఎద్దడి కలగకుండా చూసేందుకు జిల్లా యంత్రాంగం నిరంతరం అందుబాటులో ఉంటుందని, అధికారులు నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు ఉంటాయని కలెక్టర్ హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో డిఆర్ఓ కొండయ్య, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఇ మురళీధర్,డిపిఓ సమత, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు పాల్గొన్నారు.ం

# కదిరిలో చెల్లుబాటు అయ్యే బిల్లులు లేని 2 ఇసుక టిప్పర్ల సీజ్









కదిరి, కదిలించే వార్త, సెప్టెంబర్ 21:

జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ ఆదేశాల మేరకు కదిరి ప్రాంతంలో మైనింగ్ శాఖ అధికారులు నిర్వహించిన తనిఖీల్లో చెల్లుబాటు అయ్యే (వాలిడిటీ) బిల్లులు లేని 2 ఇసుక టిప్పర్లను సీజ్ చేశారు. సీజ్ చేసిన ఈ వాహనాలను భద్రత నిమిత్తం కదిరి ఆర్‌టీసీ బస్సు డిపో నందు సేఫ్ కస్టడీలో ఉంచినట్లు అధికారులు తెలిపారు. ఈ తనిఖీల్లో అసిస్టెంట్ డైరెక్టర్ మైన్స్ అమీర్ బాషా, సునీత బాయి, మైనింగ్ సర్వేయర్ మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు. నిబంధనలకు విరుద్ధంగా, అనుమతులు లేకుండా ఇసుకను అక్రమంగా రవాణా చేస్తే చట్టరీత్యా కఠిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా అధికారులు హెచ్చరించారు.

# ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలి

**-అందిన ప్రతి అర్జీని సకాలంలో పరిష్కరించాలి**
**-జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్**

**పుట్టపర్తి, కలెక్టరేట్, కదిలించే వార్త,సెప్టెంబర్ ,21:**

ప్రజల సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ప్రజల నుంచి అందిన ప్రతి అర్జీని బాధ్యతాయుతంగా పరిశీలించి నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్ అధికారులను ఆదేశించారు. సోమవారం పుట్టపర్తి రైల్వే స్టేషన్ సమీపంలోని రెవెన్యూ భవన్‌లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (PGRS) కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల వినతులను కలెక్టర్ స్వీకరించి సంబంధిత శాఖల అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులు, వినతులను నిర్లక్ష్యం చేయకుండా సత్వరమే పరిశీలించి అర్హత మేరకు పరిష్కరించాలని సూచించారు. ప్రభుత్వ సేవలను ప్రజలకు మరింత చేరువ చేయడంలో అధికారులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు ప్రభుత్వం అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తోందని, వాటి ఫలాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో నేడు మొత్తం 333 అర్జీలు రాగా వాటిపై తగు చర్య తీసుకొని పరిష్కరించు నిమిత్తం సంబంధిత శాఖల అధికారులకు కలెక్టర్ ఎండార్స్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ ,డిఆర్ఓ కొండయ్య,పుట్టపర్తి ఆర్డీఓ సువర్ణ వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.




# తిరుపతి మేయర్ స్థానాన్ని గిరిజనులకు కల్పించాలి

**-స్థానిక సంస్థల ఎన్నికల్లో ST\ మేయర్ రిజర్వేషన్ కల్పించాలి:**
**వడిత్యా శంకర్ నాయక్**

**తిరుపతి, కదిలించే వార్త, సెప్టెంబర్ 21 :**

తిరుపతి నగరంలో గిరిజనులకు మేయర్ పదవిలో సముచిత ప్రాతినిధ్యం కల్పించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ఎస్టీ కమిషన్ సభ్యులు, గిరిజన ప్రజా సమాఖ్య వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు వడిత్యా శంకర్ నాయక్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం తిరుపతి ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వాలు మారుతున్నా తిరుపతి నగర పాలక సంస్థలో గిరిజనులకు మేయర్ పదవిలో తగిన ప్రాతినిధ్యం దక్కలేదని అన్నారు. తిరుపతి నగరంలో గిరిజన కుటుంబాలు గణనీయమైన సంఖ్యలో నివసిస్తున్నప్పటికీ, మేయర్ పదవికి ST వర్గానికి రిజర్వేషన్ కల్పించే విషయంలో ఇప్పటివరకు తగిన అవకాశం దక్కలేదని శంకర్ నాయక్ పేర్కొన్నారు. గిరిజనులకు రాజ్యాంగం కల్పించిన హక్కులు, రాజకీయ ప్రాతినిధ్యాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందన్నారు. రాష్ట్రంలోని పట్టణ స్థానిక సంస్థల్లో మేయర్ పదవుల రిజర్వేషన్‌ను జనాభా, చట్టబద్ధమైన నిబంధనలు, రిజర్వేషన్ రొటేషన్ ప్రకారం పారదర్శకంగా నిర్ణయించాలని కోరారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ పదవిని ST వర్గానికి కేటాయించే అంశాన్ని ప్రభుత్వం పరిశీలించి, గిరిజనులకు న్యాయం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. తిరుపతి నగరంలో నివసిస్తున్న గిరిజనుల సామాజిక, రాజకీయ ప్రాతినిధ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకోవాలని శంకర్ నాయక్ కోరారు. "గిరిజనులకు దానం కాదు --- రాజ్యాంగబద్ధమైన ప్రాతినిధ్యం కావాలి. తిరుపతి నగర పాలనలో గిరిజనులకు సముచిత స్థానం కల్పించాలి" అని ఆయన స్పష్టం చేశారు. తిరుపతి మేయర్ రిజర్వేషన్‌పై రాష్ట్ర ప్రభుత్వం స్పష్టమైన నిర్ణయం ప్రకటించాలని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గిరిజనులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని శంకర్ నాయక్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఇస్లావత్ హనుమంతునాయక్ ఎం తేజ నాయక్ ఎండి మంజు కుమార్ నాయక్ ఎం బాపూజీ తదితరులు పాల్గొన్నారు -- వడిత్యా శంకర్ నాయక్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ఎస్టీ కమిషన్ సభ్యులు గిరిజన ప్రజా సమాఖ్య వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు




# గురజాడ అప్పారావు జయంతి సందర్భంగా ఘనంగా నివాళులు అర్పించిన జిల్లా సంయుక్త కలెక్టర్ సి.విష్ణు చరణ్

**అనంతపురం, కలెక్టరేట్, కదిలించే వార్త, సెప్టెంబర్ 21 :**

అనంతపురము జిల్లా కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా పర్యాటక శాఖ ఆధ్వర్యంలో ప్రముఖ కవి, రచయిత, సంఘ సంస్కర్త గురజాడ అప్పారావు గారి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. – ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్, జిల్లా రెవెన్యూ అధికారి ఎ. మలోల తదితర అధికారులతో కలిసి పాల్గొని గురజాడ అప్పారావు గారి చిత్రపటానికి పూలమాలలు సమర్పించి ఘనంగా నివాళులర్పించారు. – ఈ సందర్భంగా గురజాడ అప్పారావు గారు తెలుగు సాహిత్యానికి, సమాజ సంస్కరణకు అందించిన విశిష్ట సేవలను వారు స్మరించుకున్నారు. జేసి మాట్లాడుతూ సమాజంలోని మూఢనమ్మకాలు, సామాజిక దురాచారాలను తన రచనల ద్వారా ఎత్తిచూపి ప్రజల్లో చైతన్యం కల్పించిన గురజాడ అప్పారావు గారి సాహితీ సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు.తెలుగు భాషను ప్రజలకు మరింత చేరువ చేస్తూ వ్యవహారిక భాషకు ప్రాధాన్యత కల్పించడంలో గురజాడ అప్పారావు గారి కృషి విశేషమైనదని తెలిపారు. ఆయన రచనలు నేటికీ సమాజానికి స్ఫూర్తినిస్తున్నాయని పేర్కొన్నారు. – ఈ కార్యక్రమంలో జిల్లా పర్యాటక శాఖ అధికారి రమణ రెడ్డి, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏ.ఓ అలెగ్జాండర్, కోఆర్డినేషన్ సెక్షన్ సూపరింటెండెంట్ యుగేశ్వరి దేవి, రియాజ్, తదితర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# జిల్లాలో మంచినీటి సమస్య తలెత్తకూడదు

**-వ్యవసాయ శాఖ అధికారుల సూచనల మేరకు రైతులు పంటలు సాగు చేయాలి**
**-జిల్లాలో 100% అక్షరాస్యత సాధించాలి**
**-జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్**

**అనంతపురం, కలెక్టరేట్, కదిలించే వార్త, సెప్టెంబర్ 21 :**

అనంతపురం జిల్లాలో ఎక్కడ కూడా మంచి నీటి సమస్య తలెత్తకూడదని జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్ అధికారులకు సూచించారు. సోమవారం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ తాసిల్దార్ లు, ఎంపీడీవోలు ఏపీవోలతో మంచినీటి సమస్య, వ్యవసాయం, అక్షరాస్యత, తదితర అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.... ప్రస్తుత వర్షాభావ పరిస్థితులలో జిల్లాలో ఎక్కడ కూడా మంచినీటి సమస్య తలెత్తకూడదన్నారు. కలెక్టరేట్లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ కు మంచినీటి సమస్య ఉందని ఎక్కడైనా ఫిర్యాదులు వచ్చినట్లయితే 24 గంటల లోపల సమస్యను పరిష్కరించాలన్నారు. నీటి సమస్య అధికంగా ఉన్న ప్రాంతాలలో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేయాలన్నారు. ఆర్డబ్ల్యూఎస్ అధికారులు మంచినీటి సమస్యను సీరియస్ గా తీసుకొని పనిచేయాలన్నారు. ఎల్ నినో సమస్యను దృష్టిలో ఉంచుకొని వ్యవసాయ అధికారుల సూచనలు, సలహాల మేరకు రైతులు పంటలు సాగు చేసే విధంగా చూడాలని వ్యవసాయ శాఖ జెడిఎ కు సూచించారు. ఎల్ నినో సమస్యను ఎదుర్కొనేందుకు వ్యవసాయ శాఖ ఉద్యానవన శాఖ, పశుసంవర్ధక శాఖ తదితర లైన్ డిపార్ట్మెంట్స్ సమన్వయంతో పనిచేయాలన్నారు. ప్రతి పౌరుడిని అక్షరాస్యుడిగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం "ఉల్లాస్ -- అక్షరాంధ్ర" కార్యక్రమాన్ని ప్రారంభించిందన్నారు. జిల్లాలో అక్షరాస్యత శాతాన్ని పెంచేందుకు వయోజన విద్య అధికారులు సిబ్బంది వాలంటీర్లు సమన్వయంతో పనిచేసి 100% అక్షరాస్యత శాతాన్ని సాధించాలన్నారు. కొంతమంది వాలంటరీలు గౌరవ వేతనం లేకుండానే నిరక్షరాశులను అక్షరాసులుగా తీర్చిదిద్దేందుకు ముందుకు రావడం అభినందనీయమన్నారు. ముఖ్యంగా ఉపాధి హామీ పథకం కింద వేతనదారులు, డిఆర్డిఎ పరిధిలోని మహిళలు, మెప్మా పరిధిలోని పొదుపు సంఘాల నిరక్షరాశులను గుర్తించి విద్యావంతులుగా మార్చాలన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పలు అంశాలపై అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ మలోల, డిఆర్డిఏ పిడి శైలజ, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సాలు రెడ్డి, డ్వామా పిడి, ఏపీఎంఐపి పిడి, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.



# క్షేత్రస్థాయి అనుభవాల మార్పిడితో ప్రకృతి వ్యవసాయానికి మరింత బలం

**అనంతపురం, కలెక్టరేట్, కదిలించే వార్త, సెప్టెంబర్ 21 :**

– అనంతపురం నగరంలోని ఏఎఫ్ ఎకాలజీ సెంటర్లో IGGAARL అకాడమీ టిఎల్ సుధాకర్ ఆధ్వర్యంలో సోమవారం వివిధ జిల్లాల నుంచి వచ్చిన ఫార్మర్ సైంటిస్ట్స్ ౘ మెంటర్స్ తో =మీూ ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ (ఈవిసి) టి.విజయ్ కుమార్ ఐ.ఏ.ఎస్ (రిటైర్డ్), సిటీడఐఓ డిపిఎం వి.లక్ష్మానాయక్, జిల్లా పీఎం పవన్ ముంత, ఎస్పిఎం డా.నవీన్, తదితరులు పరస్పర చర్చ నిర్వహించారు. – ఇప్పటికే 14 జిల్లాల నుంచి పాల్గొన్న ఫార్మర్ సైంటిస్ట్స్ ౘ మెంటర్స్ తమ తమ జిల్లాల్లో ప్రకృతి వ్యవసాయం, పెల్లెటైజ్డ్ పిఎండిఎస్, పంటల నిర్వహణకు సంబంధించిన క్షేత్రస్థాయి, జిల్లా వారీ అనుభవాలను పంచుకున్నారు. ఆయా జిల్లాల్లో రైతులు చేపడుతున్న పంటలు, ఎదుర్కొంటున్న పరిస్థితులు, అమలు చేస్తున్న విధానాలు, రైతుల అనుభవాలు, సాధించిన ఫలితాలపై వివరంగా చర్చించారు. – అదే సమయంలో అధికారులు పెల్లెటైజ్డ్ పిఎండిఎస్ అమలు విధానం, పంటల నిర్వహణ, తక్కువ వర్షపాత పరిస్థితుల్లో సాగు, భూమిలో తేమ సంరక్షణ, పంటల వైవిధ్యం తదితర అంశాలపై అవసరమైన సమాచారం, సూచనలు, మార్గదర్శకాలను ఫార్మర్ సైంటిస్ట్స్ ౘ మెంటర్స్ కు అందించారు. దీంతో వివిధ జిల్లాల నుంచి వచ్చిన ప్రతినిధులు క్షేత్రస్థాయి అనుభవాలతో పాటు అధికారుల నుంచి అవసరమైన విషయాలను తెలుసుకునే అవకాశం ఏర్పడింది. ఈ పరస్పర చర్చల ద్వారా జిల్లాల మధ్య క్షేత్రస్థాయి అనుభవాల మార్పిడి మరింత బలోపేతమై, ఒక జిల్లాలోని రైతుల అనుభవాలు, అమలు విధానాలను ఇతర ప్రాంతాల్లోనూ విస్తరించేందుకు, భవిష్యత్ కార్యాచరణను మరింత సమర్థవంతంగా రూపొందించేందుకు మార్గం సుగమమైంది. – ఈ కార్యక్రమంలో వైపి గణేష్, ఎన్ఎఫ్ఎఫ్ కీర్తన, =మీూ సిబ్బంది, వివిధ జిల్లాల నుంచి వచ్చిన ఫార్మర్ సైంటిస్ట్స్ ౘ మెంటర్స్ పాల్గొన్నారు.



# పిజిఆర్ఎస్ అర్జీలను గడువులోగా పరిష్కరించడంపై దృష్టి పెట్టాలి..





**-జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్,..**

**అనంతపురం, కలెక్టరేట్, కదిలించే వార్త, సెప్టెంబర్ 21 :**

అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రెసెల్ సిస్టం, పిజిఆర్ఎస్), రెవెన్యూ క్లినిక్ కార్యక్రమం నిర్వహించగా.. ఇందులో భాగంగా జిల్లాలోని ఆయా మండలాల నుంచి వివిధ రకాల సమస్యలతో వచ్చిన అర్జీదారుల నుండి జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్ అర్జీలను స్వీకరించారు. – జాయింట్ కలెక్టర్ తో పాటు అర్జీలను స్వీకరించే కార్యక్రమంలో డిఆర్ఓ ఏ.మలోల, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు రామ్మోహన్, మల్లికార్జున రెడ్డి, కిరణ్మయి, ఆనంద్, డీఎం సివిల్ సప్లైస్ రమేష్ ఆయా శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి 591 అర్జీలను జిల్లా కలెక్టర్ స్వీకరించడం జరిగింది. అందులో రెవెన్యూ క్లినిక్ కు సంబంధించి 269 అర్జీలు, ఇతర అర్జీలు 322 రావడం జరిగింది. ఇందులో అర్జీదారులతో మాట్లాడి వారి సమస్యలకు వెంటనే పరిష్కారం చూపించాలని అధికారులకు అక్కడికక్కడే జాయింట్ కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. – ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక, రెవెన్యూ క్లినిక్ లో వచ్చిన అర్జీలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని, ఎలాంటి పెండింగ్ ఉంచరాదన్నారు. అర్జీలను నాణ్యతగా పరిష్కరించడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. అర్జీల పరిష్కారంపై నిత్యం మానిటర్ చేయాలని ఆదేశించారు. క్షుణ్ణంగా పరిశీలించి అర్జీలకు సత్వరమే పరిష్కారం చూపించాలని, ఇందులో ఎలాంటి అలసత్వం చూపించరాదన్నారు. – ఈ కార్యక్రమంలో సిపిఓ బాలాజీ నాయక్, డిటిసి వీర్రాజు, జడ్పి సిఈఓ విజయలక్ష్మి, డిపిఓ నాగరాజునాయుడు, డ్వామా పిడి సలీమ్ భాష, బిసి వెల్ఫేర్ డిడి ఖుష్బూకొఠారి, పశుసంవర్ధక శాఖ జెడి ప్రేమ్చంద్, ఆర్.అండ్.బి ఎస్ఈ మురళీకృష్ణ, డిసిఓ అరుణకుమారి, డిఎంహెచ్ఓ డా.కె.వెంకటేశ్వర్లు, డీఎస్ఓ శోభారాణి, ఏపిఎంఐపి పిడి రఘునాథరెడ్డి, డిఎండబ్ల్యూఓ రామసుబ్బారెడ్డి, డిఆర్డిఏ పిడి శైలజ, బీసీ కార్పొరేషన్ ఈడీ సుబ్రహ్మణ్యం, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ కుముద, జిఎస్డబ్ల్యూఎస్ జిల్లా అధికారి నాసరరెడ్డి, మెప్మా పీడీ విశ్వ జ్యోతి, ఏపిఎస్ఆర్టీసీ ఆర్ఎం శ్రీలక్ష్మి, జిల్లా పరిశ్రమల శాఖ జిఎం శ్రీనివాస యాదవ్, కలెక్టరేట్ ఏఓ అలెగ్జాండర్, సెక్షన్ సూపరింటెండెంట్లు, ఆయా శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పోషణ వల్లనే తల్లి బిడ్డల భవిత....... సిడిపిఓ లలితమ్మ

**-నాగుల గూడెం తాండా లో పోషణ్**
**-మాసం- 2026 అవగాహన కార్యక్రమం.**





**శింగనమల, కదిలించే వార్త, సెప్టెంబర్ 21:**

మంచి పోషక ఆహారం వల్లనే తల్లి బిడ్డల ఆరోగ్యకరమైన సాధ్యమని ఐసిడిఎస్ సిడిపిఓ సింగనమల ప్రాజెక్టు అధికారి లలితమ్మ తెలిపారు. సోమవారం సింగనమల మండల పరిధిలోని నాగులగుడ్డం తాండా లోని అంగన్వాడీ కేంద్రంలో సోమవారం సాయంత్రం జాతీయ పోషణ మాసోత్సవ అవగాహన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రంలో పౌష్టిక ఆహారం ద్వారా కలిగే ప్రయోజనాలను గర్భిణీలకు, పిల్లల తల్లులకు, బాలింతలకు మరియు కిషోర్ బాలికలకు సిడిపిఓ అవగాహన కల్పించారు. ముఖ్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పథకాల అమల్లో భాగంగా జిల్లా కలెక్టర్ వారి ఆదేశం మేరకు మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఐసీడీఎస్ ప్రాజెక్టు ద్వారా గర్భిణీలు బాలింతలు కిశోర బాలికలు పోషక ఆహార విలువల గురించి తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని సూచించారు. మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం ద్వారా ప్రతి సంవత్సరం జాతీయ పోషణ్ మాసోత్సవ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 30 రోజులపాటు పోషక ఆహారం ఆరోగ్యం బాలల అభివృద్ధిపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు వివిధ కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా ఐసిడిఎస్ ప్రాజెక్టు ద్వారా అవగాహన ర్యాలీలు, ఆహారంలో తీసుకోవాల్సిన వైవిధ్యం , ప్రోటీన్ అధికంగా ఉండే ఆహార పదార్థాల వినియోగం తాజా వేడి వంటకాలు తదితర వాడకంపై ప్రాధాన్యత అంశాల గురించి అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. ముఖ్యంగా ఈ అవగాహన కార్యక్రమాల్లో సమాజ భాగస్వామ్యాన్ని పెంపొందించడంతోపాటు అంగన్వాడి మానిటరింగ్ కమిటీల పాత్రను కూడా వివరించడం జరుగుతున్నట్లు తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తల్లి బిడ్డ ఆరోగ్యంగా ఉండాలని లక్ష్యంతో అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. ప్రారంభ బాల్య అభివృద్ధి మరియు విద్య , ప్రధానమంత్రి మాతృ వందన యువజన, మిషన్ వాత్సల్య, ప్రీ స్కూల్, పోషక ఆహార పంపిణీ తదితర పథకాలు అర్హులందరికీ ఈ పథకం అందేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని పోషక ఆహార ప్రాముఖ్యతను ప్రతి కుటుంబానికి చేరే విధంగా సింగనమల నియోజకవర్గం పరిధిలోని ఐసిడిఎస్ ప్రాజెక్టు ద్వారా అన్ని అంగన్వాడీలలో ఆయా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం మన అంగన్వాడీ– మన బాధ్యత అనే నినాదంతో పౌష్టిక ఆహారం ఆరోగ్యం బాలల వికాసం మరియు సమాజ భాగస్వామ్యంపై అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. పౌష్టిక ఆహారంతో ఆరోగ్యక జీవితం బాలల సమగ్ర ఎదుగుదలకు మన సహకారం, ప్రతి బిడ్డకు ప్రేమతో పూర్తి సంరక్షణ ఆరోగ్యమైన బిడ్డ రేపటి బలమైన భారత్ మాతృ ఆరోగ్యం సురక్షితమైన బాల్యం అనే అంశాలపై అవగాహన కల్పించడం జరుగుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో భాగంగా అంగన్వాడీ కేంద్రంలో వైవిధ్యభరిత పోషక ఆహార ప్రదర్శన ఏర్పాటుచేసి తద్వారా తల్లులకు గర్భిణీలకు అవగాహన కల్పించడంతోపాటు బాలామృతం ను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సమాచార శాఖ ఏపీఆర్ఓ ఫక్రుద్దీన్, ఐసిడిఎస్ సూపర్వైజర్ కల్పనా అంగన్వాడి టీచర్లు జయలక్ష్మి లక్ష్మీదేవి రోగెమ్మ, నాయకులు సుదర్శన్ నాయక్ లక్ష్మణ్ నాయక్, ప్రధాన ఉపాధ్యాయురాలు మహేంద్ర మణి , హెల్త్ ఎడ్యుకేటర్ రామాంజనేయులు తాండ కాలనీవాసులు మరియు ఐసిడిఎస్ లబ్ధిదారులు పాల్గొనటం జరిగింది.

# ఎల్‌నినో పరిస్థితుల్లో పెల్లెటైజ్డ్ పిఎండిఎస్ ఎంతో ఉపయోగం.

**-కూడేరు పరిధిలో ఎల్‌నినో పరిస్థితుల్లో పెల్లెటైజ్డ్ పిఎండిఎస్ ద్వారా సాగు చేపడుతున్న 30 ఎకరాల క్షేత్రాన్ని పరిశీలించిన =మీూ ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ (ఈవిసి) టి.విజయ్ కుమార్ ఐ.ఏ.ఎస్ (రిటైర్డ్), జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, తదితరులు..**





**అనంతపురం, కలెక్టరేట్, కదిలించే వార్త, సెప్టెంబర్ 21 :**

– అనంతపురం జిల్లా కూడేరు మండలం కూడేరు గ్రామం పరిధిలో ఎల్‌నినో పరిస్థితుల్లో పెల్లెటైజ్డ్ పిఎండిఎస్ ద్వారా సాగు చేపడుతున్న 30 ఎకరాల క్షేత్రాన్ని =మీూ ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ (ఈవిసి) టి.విజయ్ కుమార్ ఐ.ఏ.ఎస్ (రిటైర్డ్), జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, తదితర అధికారులు సోమవారం పరిశీలించారు. – ఈ సందర్భంగా రైతులతో =మీూ ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్, జిల్లా కలెక్టర్, అధికారులు మాట్లాడారు. ఇందులో భాగంగా పంటల పరిస్థితి, వర్షపాతం, భూమిలో తేమ నిల్వ, పెల్లెటైజ్డ్ పిఎండిఎస్ ద్వారా సాగు చేస్తున్న విధానం తదితర అంశాలను తెలుసుకున్నారు. అనంతరం 5 ఎకరాల విస్తీర్ణంలో పెల్లెటైజ్డ్ పిఎండిఎస్ విత్తన గుళికలతో విత్తనాలు వేసే కార్యక్రమం చేపట్టారు. తక్కువ వర్షపాతం పరిస్థితుల్లో భూమిలో తేమను సంరక్షించుకుంటూ సాగును కొనసాగించేందుకు పెల్లెటైజ్డ్ పిఎండిఎస్ ఉపయోగపడే విధానాన్ని రైతులకు వివరించారు. కూడేరు మండలం పంటలలో నెల రోజులులోపు ప్రకృతి వ్యవసాయ పద్దతిలోకి మారుతామని పలువురు రైతులు ముందుకు వచ్చారు. =మీూ ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ మాట్లాడుతూ ఎల్‌నినో పరిస్థితుల్లో తక్కువ వర్షపాతం ఉన్నప్పటికీ పెల్లెటైజ్డ్ పిఎండిఎస్ ద్వారా సాగును కొనసాగించడం అభినందనీయమన్నారు. భూమిలో తేమను కాపాడుకుంటూ పంటల వైవిధ్యాన్ని పెంచి ప్రకృతి వ్యవసాయాన్ని విస్తరించాలని సూచించారు. – ఈ కార్యక్రమంలో సిటీడఐఓ డిపిఎం వి.లక్ష్మానాయక్, ఎస్పిఎం డా.నవీన్, ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సుభకర్, వైపి గణేష్, ఎన్ఎఫ్ఎఫ్ కీర్తన, ఎఫ్ఎంటీలు వన్నూరప్ప, కుళ్లాయప్ప, రైతు శివశంకర్, =మీూ సిబ్బంది మరియు రైతులు పాల్గొన్నారు.

# ఈనెల 22వ తేదీన రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి, ఐటీ, ఎలక్ట్రానిక్స్ & కమ్యూనికేషన్, ఆర్టీజీ శాఖల మంత్రివర్యులు నారా లోకేష్ జిల్లా పర్యటన..

**-రాప్తాడులో పర్యటించనున్న మంత్రివర్యులు నారా లోకేష్..**
**-జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్..**



Tour Programme of Sri Nara Lokesh, Hon'ble Minister for HRD, IT, Electronics & Communication and RTG, Govt. of Andhra Pradesh to Ananthapuramu & NTR Districts on 22.09.2026

| | | | |
|---|---|---|---|
| 07.15 AM | Dep. | Residence, Jubilee Hills, Hyderabad | (By Road) |
| 07.35 AM | Arr. | Begumpet Airport | |
| 07.45 AM | Dep. | Begumpet Airport | (By Flight) |
| 08.30 AM | Arr. | Sri Sathya Sai Airport, Puttaparthi. | |
| 08.45 AM | Dep. | Sri Sathya Sai Airport, Puttaparthi | (By Road) |
| 10.15 AM | Arr. | Raptadu Village & Mandal, Anathapuramu District. | |
| 10.15 to 11.15 AM | | - Welcome by Party Cadre & Local People<br>- Unveiling the Statue of Dr. NT Rama Rao | |
| 11.15 AM | Dep. | Raptadu Village & Mandal | (By Road) |
| 11.20 AM | Arr. | Cadre Meeting Venue, Raptadu. | |
| 01.00 to 03.30 PM | | Meeting with Party Cadre | |
| 03.30 PM | Dep. | Raptadu Village & Mandal | (By Road) |
| 05.00 PM | Arr. | Sri Sathya Sai Airport, Puttaparthi. | |
| 05.10 PM | Dep. | Sri Sathya Sai Airport, Puttaparthi | (By Flight) |
| 05.50 PM | Arr. | Vijayawada Airport | |

**అనంతపురం, కలెక్టరేట్, కదిలించే వార్త, సెప్టెంబర్ 21 :**

ఈనెల 22వ తేదీన అనంతపురం జిల్లాలో రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి, ఐటీ, ఎలక్ట్రానిక్స్ ౘ కమ్యూనికేషన్ మరియు ఆర్టీజీ శాఖల మంత్రివర్యులు నారా లోకేష్ పర్యటించనున్నారని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. – మంత్రివర్యులు నారా లోకేష్ గారు ఈనెల 22వ తేదీన మంగళవారం ఉదయం 07.45 గంటలకు బేగంపేట ఎయిర్పోర్ట్ నుంచి బయలుదేరి ఉదయం 08.30 కి శ్రీ సత్యసాయి ఎయిర్పోర్ట్ పుట్టపర్తికి చేరుకుంటారు. సత్యసాయి ఎయిర్పోర్ట్ పుట్టపర్తి నుంచి ఉదయం 08.45 గంటలకు రోడ్డు మార్గాన బయలుదేరి ఉదయం 10:15 గంటలకు అనతపురము జిల్లా రాప్తాడు మండలం ౘ గ్రామంకు చేరుకుంటారు. ఉదయం 10.15 నుండి 11.15 గం.ల వరకు పార్టీ కార్యకర్తలు మరియు స్థానిక ప్రజల స్వాగతం, డాక్టర్ ఎన్.టి.రామారావు విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పాల్గొంటారు. రాప్తాడు గ్రామం ౘ మండలం నుంచి ఉదయం 11.15 గంటలకు బయలుదేరి ఉదయం 11.20 గంటలకు రాప్తాడు కేడర్ సమావేశ స్థలంకు చేరుకుంటారు. మధ్యాహ్నం 01.00 నుండి 03.30 వరకు పార్టీ క్యాడర్‌తో సమావేశం నిర్వహిస్తారు. మధ్యాహ్నం 03.30 గంటలకు రాప్తాడు గ్రామం ౘ మండలం నుంచి బయలుదేరి సాయంత్రం 05:00 గంటలకు శ్రీ సత్యసాయి ఎయిర్పోర్ట్ పుట్టపర్తికి చేరుకుంటారు. సాయంత్రం 05.10 గంటలకు సత్యసాయి ఎయిర్పోర్ట్, పుట్టపర్తి నుంచి బయలుదేరి విజయవాడ వెళ్తారని కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

Printed, Published, Owend by Neeruganti Shashikala& Printed at Sreenivasa Offset Printers D.No 12-73-A, Sai Nagar, Anantapur (DE)APTEL/RNI NO/2021/81405 & Published at D. NO. 12-73-A, Sal Nagar. Anantapur. ANANTAPUR (DE).(A.P) Editior Neeruganti Shashikala Cell: 6303427710